V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం
25-08-2024

సంపుటి : 01 | సంచిక : 113 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

## కొత్త పుంతలు తొక్కిస్తాం

### వనరులున్నాయి.. నిధులివ్వండి

నూతన పర్యాటక విధానం తీసుకొస్తాం

తెలంగాణను మొదటి స్థానంలో

నిలిపేందుకు కృషి చేస్తున్నాం

పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వాలని

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ ను

కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఢిల్లీ:** తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్‌ను రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శనివారం ఢిల్లీలోని గజేంద్ర షకావత్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. మిగతా2లో...



## హైకోర్టులో సినీనటుడు నాగార్జునకు ఊరట

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైకోర్టు స్టే





భూమి మొత్తం పట్టా.. ఒక్క అంగుళం కూడా చెరువు భూమి లేదని వెల్లడి

కబ్జాదారుడిగా చిత్రీకరించటం చాలా బాధేసింది

ఆక్రమణదారుడిని కానని జనాలకు చెప్పుకోవటమే తన ఉద్దేశ్యం

**విశ్వంబర హైదరాబాద్:**

గ్రేటర్ హైదరాబాదులోని ట్రై సిటీలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు, కుంటలను కాపాడేందుకు రాష్ట్ర సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా మరింత దూకుడు పెంచింది. గ్రేటర్ హైదరాబాద్ లో హాట్ కేక్ భూములుగా చెప్పుకునే మాదాపూర్ లో నీ తమ్మిడి కుంట చెరువు ను ఆక్రమిస్తూ నిర్మించిన ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా శనివారం కూల్చివేసింది. ఉదయం 6 గంటలకు కన్వెన్షన్ హాల్ కు చేరుకున్న హైడ్రా బృందాలు అప్పటికప్పుడే గోడపై నోటీసులు అంటించి కూల్చివేత పనులను ప్రారంభించారు. మాదాపూర్ లోని 29 ఎకరాలలో ఉన్న తమ్మిడి కుంట చెరువు లోని మూడున్నర ఎకరాలను కబ్జా చేస్తూ ఎన్ కన్వెన్షన్ నిర్మించారంటూ ఈ నెల 21వ తేదీన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైడ్రాకు ఫిర్యాదులు చేయడంతో హైడ్రా శనివారం రంగంలోకి దిగి ఎముకన్వెన్షన్ ను కూల్చివేసింది. ఫిర్యాదు చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సాటిలైట్ ఫోటోలు ఎఫ్ టి ఎల్ వివరాలు సమర్పించడంతో హైడ్రా రంగంలోకి దిగి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంకన్వెన్షన్తో పాటు చెరువును ఆనుకొని నిర్మించిన మరో 30 గోదాములు, ఇతర షెడ్ లతో పాటు 50 గుడిసెలను కూడా నేలమట్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ యజమాని, సినీ నటుడు నాగార్జున హైకోర్టును ఆశ్రయించడంతో హైడ్రా కూల్చివేతలపై కోర్టు స్టే విధించింది. తదుపరి విచారణలో హైడ్రా కోర్టుకు మిగతా2లో...

## నేపాల్‌లో నదిలో పడిన బస్సు

భారత్‌కు చెందిన 27 మంది దుర్మరణం

ప్రత్యేక విమానంలో జల్గావ్‌కు 25 మృతదేహాలు



**జల్గావ్:** నేపాల్‌లో ఓ బస్సు నదిలో పడిపోయిన దుర్ఘటనలో భారత్‌కు చెందిన 27 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. వారిలో 25 మంది మహారాష్ట్రవాసులు కాగా, మిగతా ఇద్దరు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు. పోస్ట్ మార్టం అనంతరం భారత వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానంలో 25 మంది మృతదేహాలను శనివారం జల్గావ్‌కు తీసుకొచ్చారు. మిగతా2లో...

## అత్యంత ప్రజామోదం కలిగిన నేత మోదీ

- ఇన్పోస్ ఇండియాటిస్ సర్వేలో 70 శాతం రేటింగ్
- ఉత్తరాదిలో తిరుగులేని జనాదరణ
- అధికారం చేపట్టిన రెండు నెలల తర్వాత కూడా తగ్గని ఆదరణ



2

## హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారు

- ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

2



## చట్ట ప్రకారం ముందుకెళ్లండి

పల్లా పిటిషన్పై హైడ్రాకు హైకోర్టు ఆదేశం



**విశ్వంభర, హైదరాబాద్:** జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## నక్సల్స్ అంతానికి పకడ్బందీ వ్యూహం



ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిన మావోయిస్టుల హింస

ఇప్పటివరకు 17 వేలమంది బలయ్యారు

2026 మార్చికల్లా వామపక్ష తీవ్రవాదానికి తెర

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**రాయ్‌పూర్:** మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్గఢ్ రాజధాని రాయ్‌పూర్ లో నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఛత్తీస్ గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.2004-14 వ్యవధితో పోలిస్తే 2014-24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా2లో...



2

## అవును...అదీ ఆక్రమణే..

చెరువులోని ఆక్రమణల్లో కన్వెన్షన్ ఒకటి

ఇప్పటికే 50 నుంచి 60 శాతం చెరువు కుచించుకుపోయింది

ఎన్ కన్వెన్షన్ కూల్చి వేతపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 109 | ₹ 131 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 190 | ₹ 216 |

## రాష్ట్రంలో అందుబాటులో అవసరమైన ఎరువులు

- రైతులకు సక్రమంగా అందేటట్లు చూడాలి
- అవసరం మేరకు అడ్వాన్స్ గా పంపించేటందుకు ఏర్పాట్లు చేసుకోవాలి
- ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు
- వ్యవసాయ శాఖ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సమీక్ష

2





## మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చా..

- కాంగ్రెస్ నేతలు రాజకీయం చేశారు..
- రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లా..
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

2

## వరంగల్ అభివృద్ధిపై ఫోకస్

- మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించాలి
- అవసరమైన భూముల సేకరణ చేపట్టాలి
- కుడా అధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష



2

# అవునూ...అదీ ఆక్రమణే..

**విశ్వంబర, హైదరాబాద్**

మాదాపూర్ లోని తమ్మిడి కుంట చెరువును ఆక్రమించి నిర్మించారన్న ఆరోపణలతో శనివారం కూల్చివేసిన ఎన్ కన్వేన్షన్ చెరువులో వెలిసిన అనేక ఆక్రమణల్లో ఒకటని, అందుకే దాన్ని నేలమట్టం చేయాల్సి వచ్చిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారికంగా ప్రకటన జారీ చేశారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్,ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారుల వద్దనున్న సమాచారం, టెక్నికల్ డేటా ప్రకారం చెరువును కబ్జా చేసి కన్వేన్షన్ ను నిర్మించినట్లు నిర్ధారణ చేసుకున్న తర్వాతే తమ బృందాలు కూల్చివేతలకు వెళ్లాయనిఆయన స్పష్టం చేశారు. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల్ ను, బఫర్ జోన్లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ ను విడుదల చేసిందని, ఆ తర్వాత 2016లో ఫైనల్ నోటిఫికేషన్ ను జారీ చేసినట్లు ఆయన వివరించారు. 2014లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వేన్షన్ నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించినట్లు, ఎఫ్టిఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించినట్లు రంగనాథ్ తెలిపారు. దీని ప్రకారం పిటిషనర సమక్షంలో ఎఫ్ టీఎల్ నిర్ణయించేందుకు సర్వే నిర్వహించినట్లు తెలిపారు.



సర్వే నివేదికను కూడా పిటిషనర్కు తెలియజేసినట్లు రంగనాథ్ వివరించారు. ఎన్ కన్వెన్షన్ వివాదానికి సంబంధించి ఏ కోర్టు నుండి ఎలాంటి స్టే ఉత్తర్వుల్లేవని ఆయన పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ & ప్రాసెస్ను స్పష్టంగా తారుమారు చేస్తూ తమ వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని కమిషనర్ వెల్లడించారు. ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టీఎల్ లో 1 - ఎకరాల 12 గుంటలను, బఫరజోన్ లోని మరో రెండు ఎకరాల 18 గుంటలలను ఆక్రమించి, అనధికారిక నిర్మాణాలను పెంచుతూ వచ్చిందని, ఈ నిర్మాణాలకు జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతుల్లేవని కూడా ఆయన స్పష్టం చేశారు. ఆక్రమణల కారణంగా చెరువులో నీటి నిల్వ సామర్థ్యం 50 శాతం నుంచి 60 శాతం వరకు కుంచించుకుపోవడంతో తమ్మిడికుంట చెరువు దిగువ ప్రాంతాలు నిత్యం భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ముంపునకు గురవుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న అనేక ఇళ్ళు ఈ దిగువ ప్రాంతాలలో మునిగిపోతున్నాయని ఆయన వివరించారు. , ఫలితంగా వారికి తీవ్ర ఆస్తి నష్టం జరుగుతుంది. నిర్ణీత ప్రక్రియను అనుసరించి,నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఈరోజు ఉదయం తమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాలను పూర్తిగా కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. కాగా, శనివారం మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు ఈ కూల్చివేతలపై మధ్యంతర స్టే ఇచ్చిందని కమిషనర్ పేర్కొన్నారు.

## కొత్త పుంతలు తొక్కిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో టూరిజం అభివృద్ధికి కావాల్సిన వనరులు పుష్కలంగా ఉన్నాయని జూపల్లి తెలిపారు.పర్యాటక అభివృద్ధికి నిధులిస్తే టూరిజాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని ఆయన వివరించారు. దీనిపై కేంద్రమంత్రి షకావత్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తున్నామని, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నామని అన్నారు. ఎకో, వాటర్ బాడీస్, టెంపుల్, హెల్త్ అండ్ వెల్నెస్ టూరిజంకు తెలంగాణ అనుకూలంగా ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్షిక బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధికి.. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని, నిధులు కేటాయించాలని గజేంద్ర సింగ్ షెకావత్ ను కోరినట్లు మంత్రి తెలిపారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన పర్యాటక విధానం తీసుకువచ్చి... తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి వెంట తెలంగాణ పర్యాటక శాఖ ముఖ్యకాదర్శి వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ది సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారు

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ (సరస్సులు, రాళ్లు) కు నెలవు అన్నారు. వీటిని కాపాడు కోవాలంటూ పర్యావరణ వేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారని గుర్తు చేశారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని ఆయన వివరించారు. హైడ్రాను ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.బఫర్ జోన్ లో కాదు, నేరుగా చెరువు లోనే నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూల్చేస్తున్నారని భట్టి విక్రమార్క స్పష్టత ఇచ్చారు. శాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసు కుంటున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క అన్నారు.

## చట్ట ప్రకారం ముందుకెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

నాదం చెరువు బఫర్ జోన్లో 1.5 ఎకరాల భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్స్టిట్యూషన్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టిందంటూ ఇరిగేషన్ శాఖ ఏఈ పరమేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సంస్థ ఛైర్మన్ గా ఉన్న రాజేశ్వర్రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. దీనిపై పల్లా రాజేశ్వర్రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన జస్టిస్ టి. వినోద్కుమార్ ధర్మాసనం.. చట్టప్రకారం. ముందుకెళ్లాలని హైడ్రాను ఆదేశించింది.

## నేపాల్‌లో నదిలో పడిన బస్సు

(మొదటి పేజీ తరువాయి)

మరో ఇద్దరి మృతదేహాలతోపాటు 51 మంది ప్రయాణికులను రోడ్డు మార్గంలో ఉత్తరప్రదేశ్లోని మహరాజ్‌గంజ్‌కు తరలిస్తున్నారు.మృతదేహాలతోపాటు ఇతర పర్యటకులను స్వదేశానికి తీసుకొచ్చేందుకుగానూ కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే, మహారాష్ట్రకు చెందిన ఎమ్మెల్యే సంజయ్ సావ్‌కరే శనివారం ఉదయం నేపాల్‌కు చేరుకున్నారు. కాఠ్మాండూలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం మహారాష్ట్రకు చెందిన 25 మంది మృతదేహాలతో భారత వాయుసేనకు చెందిన ప్రత్యేక విమానంలో జల్గావ్కు చేరుకున్నారు. బస్సు డ్రైవర్, సహాయకుడి మృతదేహాలను ఉత్తరప్రదేశ్ కు తరలిస్తున్నారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లా వరణ్ గావ్, భుసావాల్ తదితర ప్రాంతాల నుంచి 104 మంది నేపాల్ పర్యటనకు వెళ్లారు. పోఖారాలో రెండు రోజులు పర్యటించి, మూడు బస్సుల్లో కాఠ్మాండూకు పయనమయ్యారు. మార్గమధ్యంలో ఓ బస్సు అదుపుతప్పి మార్స్యాంగడీ నదిలో పడిపోయింది. డ్రైవర్, సహాయకుడు సహా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు.

## అత్యంత ప్రజామోదం కలిగిన నేత మోదీ



**దిల్లీ:** అత్యధిక ప్రజాదరణ కలిగిన ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉత్తమ రేటింగ్ తో దూసుకెళ్లారు. 2024 ఆగస్టుకు సంబంధించి ఇప్సోస్ ఇండియాబస్ నిర్వహించిన సర్వేలో మోదీకి 70 శాతం రేటింగ్ లభించింది. ప్రధాని మోదీ పనితీరుకు చాలామంది మంచి మార్కులు వేశారని సర్వే తెలిపింది.3.0 సంకీర్ణ ప్రభుత్వాధినేతగా ఉన్న ప్రధాని మోదీ ప్రజాదరణ కోల్పోయారనే వాదనలు వినిపించాయి. అయితే.. తాజా సర్వేలో మాత్రం ఈ విషయం తప్పని తేలింది. కొన్ని ప్రాంతాల్లో.. ముఖ్యంగా ఉత్తరాదిలో, టైర్-1 నగరాల్లో మోదీ తిరుగులేని జనాదరణ నిలబెట్టుకున్నారని సర్వే పేర్కొంది. అధికారంలోకి వచ్చి రెండు నెలలే అయినప్పటికీ.. విద్య, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాల్లో కొత్త ప్రభుత్వం అధిక రేటింగ్ ను దక్కించుకుందని వెల్లడించింది. దక్షిణాది ప్రాంతాల్లో మాత్రమే మోదీకి తక్కువ రేటింగ్ వచ్చిందని పేర్కొంది.ఈ ఏడాది మేలో నిర్వహించిన ఇప్సోస్ అప్రూవల్ రేటింగ్ సర్వేలోనూ మోదీ 70 శాతం రేటింగ్‌తో అగ్రస్థానంలో నిలిచారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల తర్వాత కూడా అదే రేటింగ్‌తోదూసుకెళ్తున్నారు.

## నక్సల్స్ అంతానికి పకడ్బందీ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

## మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చా

**విశ్వంభర, హైదరాబాద్:** తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు.

**మహిళా కమిషన్ ముందుకు కేటీఆర్... కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం**

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి మాట్లాడుతూ.. మహిళలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. బుద్ధభవన్ లోపలికి కేటీఆర్ను మాత్రమే అనుమతించారు. అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లను లోనికి రానివ్వలేదు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు ఆందోళన చేపట్టారు. మరోవైపు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, నేతలు బుద్ధభవన్ మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహిళా లోకాన్ని ఆయన అవమానించారని విమర్శించారు. పోటాపోటీ ఆందోళనలతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారాస, కాంగ్రెస్ మహిళా నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే..ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బస్సుల్లో అల్లం-వెల్లుల్లి, కుట్లు, అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై స్పందించారు. "బస్సుల్లో కుట్లు, అల్లికలు మేం వద్దనట్లేదు. అవసరమైతే బ్రేక్ డ్యాన్సు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు తన్నుకుంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నాం" అని కేటీఆర్ అన్నారు.

## రాష్ట్రంలో అందుబాటులో అవసరమైన ఎరువులు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** రైతులకు ఎరువులు అందించడంలో ఎక్కడైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు.అదేవిధంగా డీలర్లు బ్లాక్ చేసిన కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల పరిస్థితిపై అధికారులతో శనివారం సమీక్షించారు.ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ఎరువులను అవసరము మేరకు ఆయా జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు, గ్రామాలకు అవసరాల మేరకు అడ్వాన్స్ గా పంపించేటందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, అదే విధంగా మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ రైతులకు సక్రమంగా ఎరువులు అందేటట్లు చూడాలని అధికారులను మంత్రి అదేశించారు. ఈ సందర్భముగా ఈ వానాకాలమునకు అంచనా వేసిన ఎరువులు, అందుబాటులో ఉన్న ఎరువులు, లభ్యతపై మంత్రి వివరిస్తూ వానాకాలము 10,41,000 టన్నుల యూరియా, 2,40 లక్షల టన్నుల డి.ఎ.పి 10 లక్షల టన్నుల కాంప్లెక్స్ 0.60 లక్షల టన్నుల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటికి 10.88 లక్షల టన్నుల యూరియా,2.34 లక్షల టన్నుల డి.ఎ.పి, 9.18 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 0.45 లక్షల మెట్రిక్ టన్నుల, రాష్ట్రానికి తెప్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1-ఏప్రిల్-2024 నుండి ఈ రోజు వరకు 6.71 లక్షల టన్నుల యూరియా, 1.97 లక్షల టన్నుల డి.ఎ.పి, 6.02 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు 0.15 లక్షల టన్నుల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు రైతులు కొనుగోలు చేసారని, 4.17 లక్షల టన్నుల యూరియా, 0.42 లక్షల టన్నుల డి.ఎ.పి 3.16 లక్షల టన్నుల కాంప్లెక్సు ఎరువులు, 0.30 లక్షల టన్నుల . మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి పై ఫోకస్

- మాస్టర్ ప్లాన్ సిద్దం చేయాలి
- జనాభాను దృష్టిలో ఉంచుకొని
- అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించాలి
- అవసరమైన భూముల సేకరణ చేపట్టాలి
- కుడా అధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష



గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమీషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదు..



**దిల్లీ:** ఇటీవల మధ్యప్రదేశ్ లోని ఛత్తాపుర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండిపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆపేయలని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేస్తే కోర్టు వారిని శిక్షిస్తుంది. ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం. చట్టాన్ని కాపాడేవారికి, ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం.. వీటిని పాటించాలి. రాజధర్మం నెరవేర్చలేని వారు ప్రజా శ్రేయస్సుకు, దేశ సంరక్షణకు పనిచేయలేరు. బుల్డోజర్‌తో న్యాయం చేయడం ఆమోదయోగ్యం కాదు. కూల్చివేయడాలు వెంటనే ఆపేయాలి' అని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఆధ్యాత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపుర్ జిల్లాలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఓ వ్యక్తి ఇంటిని బుల్డోజర్తో కూల్చేయడం గమనార్హం. ఇక, నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## హైకోర్టులో సినీనటుడు నాగార్జునకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి వివరణ ఇవ్వబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**పదేళ్ల ప్రయాస...**

తమ్మిడి కుంట చెరువులు ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారంటూ 12 ఏళ్ల నుంచి ఫిర్యాదుల వెల్లువ కొనసాగుతుంది. 2012 అప్పటి సమైక్య పాలనలో కూడా తమ్మిడి కుంట చెరువు పై నిర్మించిన ఎన్ కన్వెన్షన్ కు జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు. 2014లో ఈ ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన అప్పటి సర్కార్ పట్టించుకోలేదు. కన్వెన్షన్ హాల్ కు కేవలం రెడ్ మార్కు చేసి వదిలేసారు.అప్పటి అధికారంలో ఉన్న సర్కారులోని ఓ మంత్రి ఈ కన్వెన్షన్ను కూల్చకుండా అడ్డుపడ్డారు. ఆ తరువాత ఈ తమ్మిడి కుంట చెరువు ఎఫ్టిఎల్ నిర్ధారించేందుకు ఇరిగేషన్ జిహెచ్ఎంసి రెవెన్యూ లేట్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసి దాన్ని నిర్వీర్యం చేశారు. అన్న ఆరోపణలు వెల్లి వెత్తాయి. ఆ తర్వాత ఎన్ కన్వెన్షన్ నిర్వాహకులు కోర్టును ఆశ్రయించడంతో వారికి స్వల్ప ఊరట లభించింది. కోర్టు ఇచ్చిన స్టేను కొనసాగిస్తూ ఎన్కన్వెన్షన్ను నిర్వాహకులు నడుపుతున్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త సర్కారులోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈనెల 21వ తేదీన హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా శనివారం కూల్చివేత పనులు చేపట్టింది.

**అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు ఉండవా?..**

తమ్మిడికుంట చెరువును ఏకంగా మూడున్నర ఎకరాలు ఆక్రమించి నిర్మించిన ఎన్ కన్వెన్షన్ ను కూల్చిన హైడ్రా ఈ నిర్మాణానికి అనుమతులు అడ్డదారిలో ఇచ్చిన అధికారుల పై కూడా చర్యలు తీసుకోదా.. అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువులను కబ్జా చేసి కన్వెన్షన్ హాలు కొనసాగించిన నిర్వాహకులకు సహకరించిన ప్రజాప్రతినిధులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**హైకోర్టులో నాగార్జునకు ఊరట.. కూల్చివేతలపై కోర్టు స్టే..**

ఎన్ కన్వెన్షన్ హాల్ కూల్చివేతలపై స్టే ఇవ్వాలని సినీ నటుడు నాగార్జున శనివారం హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఊరట లభించింది. కన్వెన్షన్ హాల్లో కూల్చకుండా స్టే ఇచ్చిన హైకోర్టు పరిశీలనలో ఈ విషయం ఉన్నప్పుడు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఎలా కూల్చివేస్తారంటూ హైడ్రా చర్యలను నాగార్జున కోర్టులో సవాల్ చేశారు. హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన నాగార్జున పిటిషన్ ను విచారించిన జస్టిస్ వినోద్ బెంచ్ అనంతరం కోర్టు హైడ్రా కూల్చేత పనులపై స్టే జారీ చేసింది ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. అంతకు ముందు కూల్చివేతలపై ట్విట్టర్ లో స్పందించిన నాగార్జున కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేపట్టిన భూమి మొత్తం పట్టా భూమి అని ఒక్క అంగుళం కూడా చెరువు భూమి లేదని, తన వద్ద పత్రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కన్వెన్షన్ హాల్ కు హైకోర్టు స్టే ఉన్న హైడ్రా అధికారులు హడావిడిగా కూర్చోడం తనకు బాధ కలిగించిందని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. కనీసం ముందస్తు సమాచారం గానీ నోటీసు గానీ ఇవ్వకుండా హడావుడిగా కూల్చటం కోర్టుధికారమేనని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము చెరువు భూమిలో కన్వెన్షన్ హాల్ నిర్మించలేదని, అది ప్రైవేటు భూమి అని ఆయన పేర్కొన్నారు.తాను చెరువును ఆక్రమించి నిర్మాణం చేశానని అనటంలో నిజంలేదన్నారు. తనను కబ్జాదారుడిగా చిత్రీకరించటం తనకు చాలా బాధేసిందన్నారు.తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా నాగార్జున చెప్పారు. తాను చెరువును కబ్జాచేసి నిర్మాణం చేశానని నిర్ధారణ అయితే తానే సెంటర్ ను కూల్చివేస్తానని కూడా చెప్పారు. తాను ఆక్రమణదారుడిని కానని జనాలకు చెప్పుకోవటమే తన ఉద్దేశ్యమని నాగార్జున ట్విట్టర్లో స్పష్టంచేశారు.

# మేమూ జర్నలిస్టులమే, మాకూ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

- మంత్రి పొంగులేటికి గ్రేటర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నేతల విజ్ఞప్తి



**విశ్వంభర, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ లో పనిచేస్తున్న మేమూ జర్నలిస్టులమేనని, మాకూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్లు రామారావు, ఉద్రసీన్ శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య తమ సొసైటీ వివరాలను మంత్రికి వివరించారు. దాదాపు పదిహేను సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరిస్తూ, ఆ సొసైటీలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని, అదే సమయంలో తమ సొసైటీకి కూడా స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులున్నారని, వీరిలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం గత పదిహేనేళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారని మంత్రితో అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలిస్తామని మంత్రి అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి కోర్టు ఆదేశం మేరకు మొదట ఇవ్వడం జరుగుతుందని, మిగతా సొసైటీలకు త్వరలో ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం



**విశ్వంభర, ఎల్బీనగర్:** టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ నివాసంలో శ్రావణ శనివారం సందర్భంగా ఇంటింటా శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శ్రీనివాస కళ్యాణం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంపత్ కుమార్ నేతృత్వంలో తిరునగరి నరేందర్ పౌరోహిత్యంలో శ్రీనివాస కళ్యాణం ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శాస్త్రోయుక్తంగా జరిగిన కళ్యాణ వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీ3 న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కాచం సత్యనారాయణ, విశ్వంభర దిన పత్రిక మార్కెటింగ్ జనరల్ మేనేజర్ రాజు పాల్గొన్నారు.

## రాజకీయ రిజర్వేషన్లలో
# బీసీ మహిళా కోటా అమలు చేయాలి



**విశ్వంభర, బాగ్ లింగంపల్లి:** మహిళా రాజకీయ రిజర్వేషన్లలో బీసీ మహిళా కోటా ఇవ్వాలని దాసోజు లలిత డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎరుక సాహిత్య సాంస్కృతిక సామాజిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన మహిళా రాజకీయ రిజర్వేషన్లు, బీసీ మహిళా కోటా అనే అంశం మీద జరిగిన రాష్ట్ర సదస్సుకు దాసోజు లలిత అధ్యక్షత వహించి మాట్లాడారు. 2029 లో జరగబోయే ఎన్నికలలో మహిళా రిజర్వేషన్లను అమలు చేయబోతుంది అనీ, అందులో బీసీ మహిళా కోటాను అమలు చేయాలని దాసోజు లలిత డిమాండ్ చేశారు. ఇది పితృస్వామ్య సమాజమని, మహిళలకు ఈ దేశాన్ని పాలించే అవకాశం ఇస్తే పేదరికం, అసమానతలు తొలిగిపోతాయని వీసీకే రాష్ట్ర అధ్యక్షులు డా. జిలుకర శ్రీనివాస్ అన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ మహిళలకు తన సంఘీభావం ప్రకటించారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి రజిత మాట్లాడుతూ పురుషుల ఆధిపత్యం అన్నిచోట్లా కొనసాగుతుంది అని, మహిళలను రాజకీయాలలోకి ప్రోత్సహించాలని అన్నారు. మహారాష్ట్ర నేత వాసంతి మాట్లాడుతూ శివాజీ మహారాజు జీవితంలో మహిళలు కీలక పాత్ర పోషించారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఉపాధ్యక్షురాలు వనజక్క రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మహిళలే సాంఘిక విప్లవకారులని కృపాకర్ మాదిగ అన్నారు. మహిళా రాజకీయ రిజర్వేషన్లు బీసీ మహిళా కోటా రాష్ట్ర సదస్సులో తీర్మానాలు ఆమోదించారు. వాటిల్లో మహిళా రాజకీయ చట్టాన్ని 2028 నుండే అమలు చేయాలి. 2021లో చేపట్టాల్సిన జనగణను కరోనా మూలంగా వాయిదా వేశారు. వెంటనే జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. బీసీ కులగణన వెంటనే చేపట్టాలి. పెరిగిన జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్ పెంచాలి. బీసీ మహిళా కోటా అంశం మీద రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులలో మహిళలకు 33% పోస్టులు కేటాయించాలి. దేశంలో మహిళల మీద జరుగుతున్న హత్యాచారాలను ఈ సదస్సు తీవ్రంగా ఖండిస్తున్నది. అని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మంగ, ఆర్ఆర్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కరంగిని దుర్గారాని, పీసీసీ సెక్రెటరీ జీ.రేణుక, క్రిష్ణవేణి, పావని, సోగరా బేగం, షహరాభాను, లక్ష్మీ, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదయ్య, నాస్తిక్ రాకేష్, డా.చంద్రయ్య, గ్యారయాకయ్య పాల్గొన్నారు.

## కేటీఆర్.. నీలాగా రాజభోగాలు అనుభవించేందుకు
# నాకు ఫామ్ హౌస్ లేదు



**- మధుయాష్కీ గౌడ్**

విశ్వంభర, హైదరాబాద్ : వారానికి నాలుగు సార్లు వెళ్లి ఎంజాయ్ చేయడానికి నీకు జన్వాడలో ఫామ్ హౌస్ ఉంది. 111 జీవోకు వ్యతిరేకంగా నిర్మించిన నీవు ఆ ఫామ్ హౌస్ ను బినామీ పేర్లతో మెయింటెన్ చేస్తున్నావ్, నీలాగా నాకు అలా విలాసవంతమైన ఫామ్ హౌస్ లు లేవు అని కేటీఆర్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, టీపీసీసీ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ అన్నారు. నేను ప్రజల్లో ఉండేటోన్ని అందరిలా సాధారణ జీవితాన్ని జీవిస్తానన్నారు. తనకు గండిపేట దగ్గర మామిడి తోట, సపోటా తోట ఉన్న మాట వాస్తవం అన్నారు. అక్కడ వాచ్ మెన్ కుటుంబం కోసం పాతబడిన చిన్న నిర్మాణం తప్పా ఫామ్ హౌస్ లేదని, అయినా ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లలో వ్యవసాయం, తోటల పెంపకం చేయొచ్చు అనే కనీస అవగాహన కేటీఆర్‌కు లేనట్లుందని ఎద్దేవ చేశారు. కానీ తనకు ఫామ్ హౌస్ ఉన్నట్లు, అది ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో ఉన్నట్లు కేటీఆర్ ఇటీవల పలుమార్లు ప్రస్తావించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. తనకు ఫాం హౌస్ ఎక్కడ ఉందో ఎంత విలాసంగా నిర్మించుకున్నానో కేటీఆరే చూపించాలని అన్నారు. అబద్ధాలు, చిల్లర మాటలు మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని కేటీఆర్‌కు మధుయాష్కీ గౌడ్ హితవు పలికారు.

---

**వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రిక రిపోర్టర్లు, మార్కెటింగ్ ఏజెంట్స్‌కు**

# ముఖ్య గమనిక

మీ వీ3 న్యూస్ రిపోర్టర్లు, విశ్వంభర రిపోర్టర్లు, మార్కెటింగ్ ఏజెంట్స్ అందరికీ ముఖ్య గమనిక ఈనెల 25 ఆదివారం ఉదయం 10.00 గంటలకు వీ3 న్యూస్ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమైన మీటింగ్ జరుగును. కావున ప్రతి ఒక్కరూ మీడియా అక్రిడేషన్ పొందిన రిపోర్టర్లు, పొందని రిపోర్టర్లు, ప్రస్తుతం పని చేస్తున్నటువంటి రిపోర్టర్స్ అందరూ కూడా తప్పనిసరిగా ఈ మీటింగ్ కు హాజరు కాగలరు. మీటింగ్ కు హాజరు కాని ఎడల వారిని రాబోయే మీడియా అక్రిడేషన్ కార్డ్స్ గురించి గానీ ఇతరత్రా వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక సంబంధించి ఉన్న గ్రూప్లో నుండి తొలగించబడును.

**- డా. కాచం సత్యనారాయణ**
**సీఎండీ, చీఫ్ ఎడిటర్**

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు



**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్ధన్, రాకుమారిల కుమారుడు నాగేంద్ర హైదరాబాద్ నగరానికి చెందిన స్వర్గీయ సుదుల ఆనంద్, పావనిల కుమార్తె అశ్రితల నిశ్చితార్థం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్ కన్వెన్షన్ హాలులో శనివారం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యానికి ఎంపీ రవిచంద్ర తన ఆప్త మిత్రులు సీ.విఠల్, ఊసా రఘులతో కలిసి హాజరై కాబోయే వధూవరులు నాగేంద్ర అశ్రితలకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.









# సమర్ధ నిర్వహణతోనే జల సంరక్షణ

(జల సంరక్షణ వారోత్సవాల ప్రత్యేకం..)



సమస్త జీవజాలం మనుగడకు నీరు అత్యావశ్యకం. జల వనరుల సంరక్షణ పట్ల ఆధునిక సమాజంలో అలక్ష్యం పెరుగుతోంది. దాంతో నీటి వనరులు కుంచించుకుపోతున్నాయి. భూగర్భ జలాలపైనా ఆ ప్రభావం పడుతోంది. ఫలితంగా నీటి ఎద్దడి సమస్య ముమ్మరిస్తోంది. మరోవైపు అడవుల నరికివేత, విచక్షణా రహితంగా రసాయన ఎరువులూ పురుగు మందులవాడకం, భూగర్భ, ఉపరితల జలాల విచ్చలవిడి వినియోగం వంటి కారణాలతో నీటి లభ్యత తగ్గిపోవడంతో పాటు దాని నాణ్యతా దెబ్బతింటోంది. పెరుగుతున్న అవసరాలతోపాటు నీటి వినియోగం అధికమై ఏటికేడు దాని కొరత తీవ్రమవుతోంది.

**నీటి కష్టాలను రెండు దశాబ్దాల క్రితమే గుర్తించిన ఐక్యరాజ్యసమితి..**

ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 200 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులో లేదు.2050 నాటికి విశ్వవ్యాప్తంగా సుమారు అయిదు వందల కోట్ల మంది నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయి. ఏటా పెరుగుతున్న నీటి కష్టాలను రెండు దశాబ్దాల క్రితమే గుర్తించిన ఐరాస- అందుబాటులో ఉన్న నీటి వనరులను కాపాడుకోవడంపై పలు రకాల అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది.

**ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మంది తీవ్ర ఇబ్బందులు..**

ప్రపంచంలో సగానికి పైగా అతిపెద్ద సరస్సులు, జలాశయాలు నీటి నిల్వలను క్రమేణా కోల్పోతున్నట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. భూతాపం, మానవుల అతి వినియోగమే దీనికి కారణం. ఫలితంగా భవిష్యత్తులో దాదాపు 200 కోట్ల మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సైన్స్ జర్నల్లో ప్రచురితమైన ఆ అధ్యయనం స్పష్టం చేసింది. 1992-2020 మధ్య కాలంలో ఉపగ్రహ చిత్రాల సాయంతో భూమిపై ఉన్న 1972 సరస్సులు, రిజర్వాయర్లను అధ్యయన బృందం పరిశీలించింది. వాటిలో 53శాతం సరస్సులు, రిజర్వాయర్ల నీటి నిల్వల్లో క్షీణత కనిపించింది. భారత్లోనూ సగానికి పైగా రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయి. దేశీయంగా తీవ్రంగా ప్రభావితమైన సహజ సరస్సుల్లో లద్దాఖ్ లోని సో మొరిరీ సైతం ఉంది. సరస్సుల్లో నీటి క్షీణత వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు మానవులకు, పశువులకు మంచినీటి కొరత ఏర్పడుతుంది. భూమిపై ఉన్న మంచినీటిలో 87 శాతం సరస్సులు, జలాశయాల్లోనే ఉంది. వీటిపై ప్రభుత్వాల పర్యవేక్షణ తక్కువగా ఉంటుంది. అదే వీటిపాలిట శాపంగా మారింది.

**భారత్ లోనూ నానాటికీ ముమ్మరమవుతున్న నీటి కొరత..**

ఇండియాలోనూ నీటి కొరత నానాటికీ ముమ్మరిస్తోంది. 2030 నాటికి దేశీయంగా 40శాతం జనాభా తాగునీటి సమస్యను ఎదుర్కొంటుందని అయిదేళ్ల క్రితమే నీతి ఆయోగ్ నివేదిక హెచ్చరించింది. ఇండియాలో సుమారు 60కోట్ల మంది తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. సురక్షితమైన తాగునీరు అందుబాటులో లేక భారత్లో ఏటా సుమారు రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2024 నాటికి గ్రామీణంలోని అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కేంద్రం జల్ జీవన్ మిషన్ను ప్రారంభించింది. పలు రాష్ట్రాల్లో ఇది నత్తనడకన సాగుతున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. మరోవైపు నీటి వనరులు నానాటికీ తరిగిపోతుండటం, తీవ్రమవుతున్న ఉష్ణోగ్రతల వల్ల పంట దిగుబడులూ తెగ్గోసుకుపోతున్నాయి. వాటి కారణంగా 2050 నాటికి భారత ఆహార సరఫరా 16శాతానికి పైగా తగ్గిపోతుందని తాజాగా గ్లోబల్ కమిషన్ ఆన్ ది ఎకనామిక్స్ ఆఫ్ వాటర్ (జీసీఈడబ్ల్యూ) నివేదిక వెల్లడించింది. దానివల్ల యాభై శాతానికిపైగా జనాభా ఆహార అభద్రత ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల మరమ్మతు, పునరుద్ధరణ తదితరాల కోసం ప్రత్యేక జలగణన చేపట్టాలని పార్లమెంటరీ స్థాయీసంఘం సూచించింది. ఆ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖ 2018-19లో జలగణన చేపట్టింది. ఆ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఇరవై నాలుగు లక్షలకు పైగా కుంటలు, చెరువులు, రిజర్వాయర్లు, సరస్సుల వంటి జల వనరులు ఉన్నాయి. అందులో ముప్పై ఎనిమిది వేలకు పైగా ఆక్రమణకు గురయ్యాయి. దాదాపు నాలుగు లక్షల జలవనరులు నిరుపయోగంగా మారాయి. 97.1శాతం జల వనరులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. 2.9శాతమే నగరాలు, పట్టణాల్లో నెలకొన్నాయి. దేశీయంగా నీటి సంరక్షణ పథకాల ద్వారా ఏర్పాటు చేసిన చెక్ డ్యాములు వంటి నీటి వనరులు 12.7శాతమే. మొత్తం నీటి వనరుల్లో 55శాతం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోనే ఉన్నాయి. నేటికీ 45 శాతం జల వనరులు ఎలాంటి మరమ్మతులకూ నోచుకోవడం లేదు.

**నీటి వనరుల పరంగా ఇండియా వాటా నాలుగు శాతమే..**

**ప్రపంచ జనాభాలో భారత్ వాటా 18శాతం. నీటి వనరుల పరంగా ఇండియా వాటా నాలుగు శాతమే. విచ్చలవిడి వాడకంతో పాటు, తగిన సంరక్షణ చర్యల లేమితో భారత్లో లో నీటి కొరత ఏర్పడుతోంది. దీన్ని నివారించాలంటే కుంటలు, చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా పూడికతీత పనులు చేపట్టాలి. నిరుపయోగంగా ఉన్న జల వనరులను పునరుద్ధరించి అందుబాటులోకి తేవాలి. అవి ఆక్రమణకు గురికాకుండా చూడటమూ తప్పనిసరి. జల వనరుల్లోకి చెత్తా చెదారం వంటివి రాకుండా జాలీలను ఏర్పాటు చేయాలి. ప్రజలు వ్యర్థాలను నీటి వనరుల్లో వేసి కలుషితం చేయకుండా గస్తీ ఏర్పాటు చేయాల్సిన అవసరమూ ఉంది. వాన నీటిని ఒడిసిపట్టి సంరక్షించడంతో పాటు, వాడిన జలాన్ని శుద్ధిచేసి భూమిలోకి ఇంకేలా చేయాలి.**

**ప్రభుత్వాలు, ప్రజలు సమదృష్టి సారించాలి**

మానవ మనుగడకు, ఆర్థికాభివృద్ధికి నీటి వనరుల పరిరక్షణ కీలకం. అందుకే దేశీయంగా జల వనరుల సంరక్షణపై ప్రభుత్వాలు, ప్రజలు సమధిక దృష్టి సారించాలి. వాటిని సంరక్షించుకోవాలి. భారత్లో భూగర్భ జలాల్లో 80శాతం సేద్యానికి, 12శాతం పరిశ్రమలకు, ఎనిమిది శాతం తాగు నీటికి వినియోగిస్తున్నారు. భూగర్భ జల వనరుల అంచనా నివేదిక-2022 ప్రకారం దేశీయంగా పంజాబ్, హరియాణా, దిల్లీ, రాజస్థాన్లలో భూగర్భ జలాలను అత్యధికంగా ఉపయోగిస్తున్నారు. బెంగళూరు, ఢిల్లీ, చెన్నై వంటి 21 నగరాల్లో భూగర్భ జలాలు మరింతగా క్షీణించే ముప్పు ఉందని నీతి ఆయోగ్ గతంలోనే హెచ్చరించింది. దేశవ్యాప్తంగా సుమారు 256 జిల్లాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గ్రామీణ భారతంలో 85శాతం ప్రజలు తాగునీటికి, రోజువారీ అవసరాలకు భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. అందుకే భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సమర్థ నిర్వహణ, అవి కలుషితం కాకుండా చూడటం అత్యావశ్యకం.

**సాగురంగంలోనూ నీటిని పొదుపుగా వాడాలి...**

దేశీయంగా యాభై శాతానికి పైగా జనాభాకు ఇప్పటికీ సాగు రంగమే ఆధారం. వ్యవసాయం కోసం జలాశయాల నుంచే కాకుండా భూగర్భ జలాలను సైతం అధికంగా వినియోగిస్తున్నారు. సంప్రదాయ నీటిపారుదల పద్ధతుల్లో జలాల వృథా అధికంగా ఉంటోంది. భారత్తో పాటు ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఇప్పటికే సాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటిపరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇందుకోసం సాగులో సూక్ష్మ నీటి పారుదల (మైక్రో ఇరిగేషన్) పద్ధతులను ఆచరించడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. భారత్లో ప్రస్తుతం 90 లక్షలకు పైగా హెక్టార్లలో సూక్ష్మ నీటిపారుదల విధానాన్ని అనుసరిస్తున్నారు. దీన్ని మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉంది.పారిశ్రామిక రంగంలోనూ నీటి వినియోగం అధికంగా ఉంది. అందులో వ్యర్థ జలాలను పునర్వినియోగించే చర్యలను ఇతోధికం చేయాలి. జల సంరక్షణలో ప్రభుత్వాల చర్యలకు తోడుప్రజల భాగస్వామ్యమూ కీలకమే. ఈ క్రమంలో జల వనరుల పరిరక్షణపై ప్రభుత్వాలు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి.

**నీటి సంరక్షణను మన దినచర్యలో భాగంచేసుకోవాలి..**

నీటి సంరక్షణను మన దినచర్యలో భాగంగా చేసుకోవాలి. అందుబాటులో ఉన్న నీటిని వివేకంతో వినియోగించుకోవడాన్ని అలవరచుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని దుర్వినియోగం చేయకూడదు. జనాభా పెరుగుదల పట్టణీకరణ, పరిశ్రమల వృద్ధి వల్ల జల వనరులు నానాటికీ కలుషితం అవుతున్నాయి. ముఖ్యంగా నదులు మానవాళికి జీవనాధారాలు. మానవ నాగరికతలో అవి అంతర్భాగం. గృహ, పారిశ్రామిక వ్యర్థాలు పెద్దమొత్తంలో నదులను ముంచెత్తుతున్నాయి. ఫలితంగా తాగు, సాగునీటి అవసరాలను తీర్చే నదీ జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. దేశీయంగా చాలా ప్రాంతాల్లో కనీసం వాడకానికీ పనికిరానంతగా నదీజలాలు దెబ్బతిన్నాయన్న అధ్యయనాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దుస్థితిని నివారించాలంటే గృహ, పారిశ్రామిక వ్యర్థాలు నదుల్లో కలవకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలు వ్యర్థ జల శుద్ధి కేంద్రాలను నెలకొల్పేలా చూడాలి. పురపాలికల్లో మురుగునీటి శుద్ధిని ఇతోధికం చేయాలి. దేశీయంగా అన్నిచోట్లా చెరువులు, కుంటలు వంటి వాటినీ పారిశ్రామిక, గృహ వ్యర్థాలు ముంచెత్తుతున్నాయి. దానివల్ల అవి కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. గుర్రపుడెక్క, తూటుకాడ పెరిగి దోమల వృద్ధి కేంద్రాలుగా కునారిల్లుతున్నాయి. చెరువులు ఈ దురవస్థ నుంచి బయటపడాలంటే వాటిలోకి వ్యర్థాలు చేరకుండా కట్టడి చేయాలి.పట్టణీకరణ కారణంగా అనేక చోట్ల చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి. అవి అక్రమార్కుల పాలబడకుండా ప్రభుత్వాలు సరైన జాగ్రత్తలు చేపట్టాలి. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- పి.వెంకటరమణ గుప్త
న్యూస్ నెట్వర్క్ (విశ్వంభర)
సెల్: 6304475133

## హేతువాద దృక్పథం కలిగిన కవయిత్రి శీలా సుభద్రాదేవి



సుభద్రాదేవి ప్రగతి కాముకత కలిగిన సాహితీవేత్త. సామాజిక అంతరాల పట్ల నిరసన, సమ సమానత్వ భావన, సాంఘిక ఆర్థిక సమానత్వకాంక్ష వీరి కవిత్వంలో అడుగడుగునా కనిపిస్తున్నది." నా పేరు జనం..నా వాడ సోషలిజం " అని ఎలుగెత్తి చాటిన రచయిత్రి సుభద్ర దేవి.

కబంధుల రాజ్యంలో అనే కవితలో రాజకీయాల్లో విద్యాలయాల్లో ఆఫీసులో ఎక్కడ చూసినాక వంద రూపాయలు దర్శనమిస్తున్నాయనే ఆవేదన కనిపిస్తుంది. ఉప్పెన అనే కవితలో మురికివాడల్లో నివసిస్తున్న దీనుల వెతలను ఏకరువు పెట్టడమే కాక ఎప్పటికైనా వాళ్లు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరికను కూడా చేసింది.

ఆ నిరాశతోనే ఆ బాధలతోనే
ఆ రొచ్చు లోనే ఆదుర్గంధంలోనే
అక్కడి బురదలోని పందులతో సహజీవనం చేస్తూ
తరాలుగా తరతరాలుగా చీకటిలోనే బతికేస్తున్నారు వాళ్ళు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే వాళ్ళ జీవితాల్లో వెలుగు తొంగి చూస్తోందని, వాళ్ల మనసుల్లో చైతన్యం కలుగుతుందని ఆశావాహ దృక్పథాన్ని ప్రకటించారు. నిస్సహాయ నిరుద్యోగి అనే కవితలో అధికార దర్పం ముందు నిరుద్యోగులు మోసపోతున్న వైనాన్ని చక్కగా కవిత్వీకరించారు. పరాన్న జీవి అనే కవితలో బలహీనుణ్ణి శ్రమదోపిడి చేసి బలవంతుడు బతుకుతున్న వైనాన్ని ఎత్తి చూపారు

ఎర్రని ఎండలో తమ కండల సిమెంటుని
స్వేద జలంతో కలిపి నీకో భవంతి నిర్మించి
తమ ఎముకల సున్నంతో వెల్లవేస్తున్నారు
తమకో గూడు లేని బక్కవాళ్లు
ఏమిటి పని జరుగుతున్నంతకాలం నీ చేత నెత్తిమీద అక్షింతలు
చేతిలోకి నాలుగు కూలి గింజలు
ఆ తర్వాత రెండు ఉండవు.. అంటూ శ్రమజీవుల దుఃఖాన్ని అద్భుతంగా అక్షరీకరించారు. రాజకీయాలు వ్యాపారంగా మారుతున్న ఈ రోజుల్లో అబద్ధపు హామీలతో అందలానికి ఎక్కి పేదలను మరింత పేదలుగా మారుస్తున్న వైనాన్ని చందాల వాళ్ళు అనే కవితలో చూపించారు.

కార్యకారణ సంబంధం లేకుండా ఏ పని జరగదు అని చెప్పే తాత్విక ధోరణి హేతువాదం. సుభద్రా దేవి గారి కవిత్వంలో హేతువాద దృక్పథం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇది నా సంతకం అనే కవితలో

కిలిడోస్కోపు ఆకాశంలో
ఇంకా ఆ పైపై ఎక్కడో
భిన్న కులమతాలకు చెందిన దేవుళ్ళు
కొలువుదీరి ఉంటారంటే నమ్మను
కానీ
అనంత విశ్వంలో ఒక రేణువైన భూమండలంలో
భిన్న కులమతాలకు చెందిన మనుషుల్లో
ఈ కొందరిలోనైనా మూర్తీభవించిన దైవత్వం ఉంటుందని మాత్రం నమ్ముతాను. అంటూ తన దృక్పథాన్ని స్పష్టంగా తెలియపరిచారు.

మూఢవిశ్వాసాలు స్లోపాయిజనుగా
ఇంజక్ట్ కాకముందే
జనం తెలివి తక్కువ వారై
వేలం వెర్రిగా రోడ్డుమీద పరుగులు తీయకముందే
హేతువాదులందరూ కలిసికట్టై
సంఘాన్ని మరమ్మత్తు చేయడానికి
సాహితీ కన్యను రక్షించడానికి
కలం మంత్రదండాన్ని పట్టుకొని
విరుగుడన్నా చేయాలి
లేదా దండాన్ని తిరగేసి బడిత పూజ అన్న చేయాలి అని పిలుపునిచ్చారు. ఎన్నటికైనా సమాజానికి ఇటువంటి మరమ్మత్తు జరుగుతుందనే ఆశావహ దృక్పథం ఈ రచయిత్రికి బలంగా ఉన్నది.

నాకు తెలుసు
ఏదో ఒకనాడు
ఏ హేతువాదో
అంటించిన ఫిరంగి మందు
ఈ మూఢత్వం కొండని పిండి చేస్తుందని... అంటూ బలమైన నమ్మకాన్ని ప్రకటించింది.

కుల మతాతీతమైన ధనిక బీద అంతరాలు లేని సమాజాన్ని కాంక్షించని భగవంతుడిని సైతం ధిక్కరిస్తానంటున్నారు ఈ రచయిత్రి. మాలో ఒకడిగా రా అనే కవితలో

భగవంతుడా
నువ్వు నా ముందుకు రాకు
శంకు చక్రాలు ధరించైనా
సిలువను భరించైనా
వట్టి కాంతి ముద్దగా నైనా
నువ్వు మాత్రం నా ముందుకు రాకు
నిన్ను పూజించను పూజించలేను
వేదనాభరితమైన రాగాలని ఆలపించే పేగులు
మృత్యు విలాసాల స్మశానాలవుతున్న వీధులు చూస్తూ కూడా
నీ ఉనికిని నమ్మమంటావా అని దేవుడిని సూటిగా ప్రశ్నించింది.

పోతు మేఘాలు అనే కవితలో యజ్ఞయాగాలతో వర్షాలు కురిపించాలని ప్రయత్నం చేసే నాయకుల మూర్ఖత్వాన్ని చీల్చి చెండాడారు. ఈ విధంగా సుభద్ర దేవి గారి కవిత్వంలో హేతువాద దృష్టి శాస్త్రీయ స్పృహ స్పష్టంగా కనిపిస్తున్నది.



- పొగల్ల సత్యయ్య
7989117415

# మగ్గుతున్న మగ్గం కార్మికుల బతుకులు

## చేనేతకు కరువైన చేయూత.. ఆర్థిక సమస్యలు, అప్పులబాధతో ఆత్మహత్యలు



ప్రభుత్వాలు ఎన్ని మారినా..చేనేత బతుకులు మాత్రం మారడం లేదు. మానవాళికి వస్త్రాన్ని అందించడమే కాకుండా అగ్గిపెట్టెలో పట్టే ఆరడుగుల చీరను నేసి ప్రపంచాన్ని అబ్బురపరచిన చరిత్ర మన చేనేత కళాకారులది. చేతి నైపుణ్యంతో అందమైన చీరలను సృష్టించడం నేతన్నకు మాత్రమే సాధ్యం. భారతీయత సాంస్కృతిక కళలలో ఒకటైన చేనేత కళ ప్రపంచానికే ఆదర్శం,మన దేశానికి గర్వ-కారణం.బానిసత్వం వద్దు, ఆత్మగౌరవమే ముద్దు అని సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో నూలువడికే రాట్నం ప్రధాన భూమిక పోషించడమేగాక స్వాతంత్ర్య సాధనకు ఒక సాధనంగా నిలిచింది. అలా స్వాతంత్ర్య ఉద్యమానికి చేనేత రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది.

**అంతర్జాతీయ ఖ్యాతి గడించిన భారతీయ చేనేత వస్త్రాలు..**

మన దేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుంది చేనేత రంగం. 17,18 శతాబ్దాల నాటికి ప్రపంచ వస్త్ర వ్యాపారంలో 25 శాతం వాటా మన దేశానిదే అందుకు చేనేత కార్మికులను అభినందిచాల్సిన అవసరం ఎంతోఉంది. మన దేశం నుంచి 85 శాతం మేర యూరోప్కు వస్త్ర వ్యాపారం సాగించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చేనేత కళాకారులు తమ కళను, నైపుణ్యాన్ని మెరుగుపర్చుకుంటున్నారు. అంతర్జాతీ-యంగా ఖ్యాతిని గడించిన తెలంగాణలోని పోచంపల్లి వస్త్రా-లు అమెరికా, స్విట్జర్లాండ్, సింగపూర్, లండన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అంతే-కాకుండా సిరిపురం, వెల్లంకిలలో తయారవుతున్న కాటన్ బెడ్షీట్స్, డ్రెస్ మెటీరియల్స్కు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉండడం గొప్ప విషయం. రాజాపేట మండలంలో-ని రఘునాథపురంలో తయారవుతున్న లుంగీలు ముంబయి, సూరత్ల నుంచి గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ప్ర-పంచవ్యాప్తంగా భారతీయ చేనేత వస్త్రాలకు ప్రత్యేకించి మన తెలంగాణ పోచంపల్లి చేనేత వస్త్రాలకు విశిష్ట స్థానం ఉండటం ఒక గొప్ప విషయంగా చెప్పొచ్చు. మొదటగా ఇక్కత్ వస్త్రాలు నేసిన పోచంపల్లి నేతకార్మికులు వారి కళానైపుణ్యాన్ని తె-లంగాణలోని పలు జిల్లాలలోని గ్రామాలకు వ్యాపింపజేయ-టం చేనేతకు కొండంత అండగా నిలిచింది. ఇక్కత్ వస్త్రాలు తెలంగాణ నుండి పలు విదేశాలు ఎగుమతి చేస్తున్నారు అంటే మన చేనేత కార్మికుడి కళానైపుణ్యం ఎలాంటిదో వేరుగా చె-ప్పనవసరం లేదు.

**చేనేతకు కరువైన చేయూత..**

మానవాళికి వస్త్రాన్ని అందించిన నేతన్న బతుకు నేడు ఆధునిక యంత్రాలతో పోటీపడలేక ఛిద్రమైంది. మువ్వన్నెల జెండా నేసిన చేనేతకు నేడు చేయూత కరువైంది. సనాతన సంప్ర-దాయాలు కనుమరుగవుతున్నా.. తన సంప్రదాయ వారసత్వ వృత్తిని, కళను కాపాడుకుంటున్న నేతన్న, కళ తప్పిపోయిన బతుకీడుస్తున్నాడు. మొదటి నుంచి చేనేతగొప్పదని ఉప-న్యాసాలు దంచే చాలా మంది నాయకులు వారి జీవితాలను బాగుచేసే బాధ్యత నుంచి మాత్రం తప్పించుకుంటున్నారు. మూడు పూటలు కష్టపడే నేతన్ననేడు తన బిడ్డలకు ఒక్క పూట కూడా కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నాడు. అలాంటి పరిస్థితిలోనే దాదాపు స్వాతంత్ర్య ఆనంతరం కుటుంబాల-ను వదిలి నేతన్నలు పొట్ట చేత పట్టుకొని పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్రలోని షోలాపూర్, భివాండి, బొంబాయి నగరాలు కూడా దాటి గుజరాత్ రాష్ట్రంలోని సూరత్, అహ్మదాబాద్ పట్టణాలలో బట్టల మిల్లులలో రోజుకు పన్నెండు గంటలకు మించి పనిచేస్తూ ఆరోగ్యాలు చెడగొట్టుకుంటున్నారు. పి-ల్లలను చదివించడానికి స్థోమత లేక అదే పనిలో కొనసాగి-స్తున్న కుటుంబాలెన్నో. ఎప్పటి నుండైతే వీరి వలసలు కొన-సాగాయోనాటి నుండి పల్లెటూళ్ళలో మగ్గం శబ్దాలతో లయ బద్ధంగా నాట్యమాడిన నేతన్నల వీధులు నిశ్శబ్దంగా రోదిస్తు-న్నాయి. వయసుతో నిమిత్తంల లేకుండా చేనేత రంగంలో పదేళ్ల వయసు నుండి అరవై ఏళ్ళు పైబడిన ఎంతోమంది ఈ రంగం మీద ఆధారపడి ఉంటారు. ఇంటిల్లిపాది పనిచేస్తూ చేనేతరంగంపై జీవిస్తున్నా కుటుంబాలు 70శాతానికిపైగా ఉన్నాయి. సరైన వనరులు , వసతులు లేక ఆర్థికపరమైన సమస్యలతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఒక రోజు పని ఉంటె మరొక రోజు పని లేక ఇబ్బందులు , ఒక రోజు కడుపు నిండా తిండి ఉంటే.. మరొక రోజు ఖాళీ కడుపులతో పస్తులే ఉండేవారు కొందరైతే.. కొంత మంది నేతన్నలు అప్పులు చేసి మర మగ్గాలను తెప్పించుకున్నారు. కానీ వారికి ముడి సరుకు అందుబాటులో లేదు, వున్నా కొనుగోలు చేయడానికి కావాల్సిన డబ్బు లేదు. ఇలాంటి పరిస్థితులలో చేసిన అప్పులు తీర్చలేక తమ కుటుంబాల ఆకలి బాధను చూడలేక చాలా మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇంకొందరికి చేతి నిండా పని ఉన్నప్పటికీ నేసిన వస్త్రం అమ్ముడుపోక ఇక్కట్లు.. చేనేత వస్త్రాలను ప్రజలు కొనుగోలు చేయక నేసిన వస్త్రాలు కుప్పలు, కుప్పలుగా ఇంటి నిండా నిల్వలు పేరుకు-పోయి అమ్ముడుపోవటానికి ఆస్కారం లేక , ఓ వైపు కుటుంబ పోషణ, మరోవైపు అప్పులు తెచ్చి మరి వస్త్రాలను తయారు చేసిన ఫలితం లేకుండా పోతుంది.

మర మగ్గం మీద నేసిన సరుకు సరియైన మార్కెటింగ్ సదు-పాయాలు లేక, గిట్టుబాటు ధరలేక తప్పనిసరి పరిస్థితులలో మధ్య ధళారీల దోపిడికి గురు అయి మర మగ్గానికి కూడా దూరంకావలిసిన దుస్థితి ఏర్పడింది.ఇది ఇలా ఉంటె అం-తంతమాత్రం కొనసాగుతున్న చేనేత పరిశ్రమకు ఇప్పుడు ప్రింటెడ్ చీరలు, వస్త్రాల పేరిట ప్రవేట్ వ్యాపారస్తులు చేనేతల గుండెల మీద గుదిబండ-లా తయారు అయ్యారు. చేనేత వస్త్రాలపై పేటెంట్ హక్కులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ప్రింటెడ్ వస్త్రా-లను అరికట్టడంలో విఫలం అయ్యాయి. అసలైన చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రింటింగ్ రూపంలో చేనేతపై మరో విధ్వంసానికి దారి తీస్తున్నాయి. జై జవాన్ , జై కిసాన్ అనే సందేశంలో ఈ దేశ ఖ్యాతిని నిలబె-డుతున్న, మానవాళి మానానికి బట్టనిచ్చే చేనేతన్న పిలుపు మరచిపోయాయి ఈ ప్రభుత్వాలు.బతుకు పోరాటం చేస్తున్న చేనేత కార్మికులు కొందరు అప్పుల భారంతో బలవన్మరణా-లకు పాల్పడుతున్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి .

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి..**

ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కుటుంబాలకు ప్ర-భుత్వాల నుండి ఆసరా కూడా అందడంలేదు. తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న చేనేత రంగం ఎన్నిటికీ బాగుపడుతుందో మన బ్రతుకులు ఎప్పుడు మారుతాయో అని కంట్లో ఒత్తులు వేసుకొని చూడాల్సి వస్తుంది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా-లు ఏమి చేయాలో.. ఏమి చేస్తాయో అర్థం కానీ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అన్ని రంగాలలో అభివృద్ధి, ఉపాధి అవ-కాశాలు, ప్రభుత్వం నుంచి నిధులు కేటాయింపులు జరుగు-తున్నా.. చేనేత రంగానికి వచ్చేసరికి నిర్లక్ష్య వైఖరి అవలం-భిస్తున్నారు. అసలు చేనేత కార్మికులకు కావల్సిన సంక్షేమం ఏంటని ప్రభుత్వాలు ఆలోచిస్తాయో.. అప్పుడు చేనేత పరిశ్రమ బలోపేతమవుతుంది. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వాలు కట్టుదిట్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలి . చేనేత రంగానికి ఉపాధి కల్పించి వస్త్రాలను ప్రభుత్వాలు కొనుగోలు చేసి కా-ర్మికులకు అండగా నిలబడి ఆర్థిక చేయూతను అందించాలి. బ్యాంకు రుణాలు అందించి, సబ్సిడీల మీద ముడి సరుకులను అందించి ప్రభుత్వం అండగా నిలబడాలి. చేనేత పరిశ్రమను ఆదుకొని చేనేత కుటుంబాలను కాపాడుకునే బాధ్యత ప్రభు-త్వాలదే కాదు.. ప్రజలది కూడా.. చేనేత వస్త్రాలను ధరించండి .., చేనేతకు చేయూతను అందించండి.



- ఏలె మహేశ్,
సెల్: 9705646377



## బీహార్ అవినీతితోపాటు అన్నిట్లో నెంబర్ వన్: తేజస్వి యాదవ్

**పాట్నా:** బీహార్ రాష్ట్రం అవినీతితోపాటు అన్నిట్లో నెంబర్ వన్‌గా ఉన్నదని ఆర్జేడీ పార్టీ అగ్రనేత, బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేదని, బీజేపీ నేతలకు అధికారం తప్ప ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉన్నా బీహార్‌కు వాళ్లు చేసిందేమీ లేదని మండిపడ్డారు.'నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలు, అవినీతి అన్నిట్లోనూ బీహార్ నెంబర్ వన్ రాష్ట్రం. నేరాల్లోనూ బీహార్ నెంబర్ వన్ రాష్ట్రమే. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నా బీహార్ కోసం బీజేపీ చేసిందేమీ లేదు. బీజేపీ ఎప్పుడూ అధికారం కోసం పాకులాడుతుంది. 17 ఏండ్లుగా బీహార్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే ఉన్నా రాష్ట్రానికి వాళ్లు చేసిందేమీ లేదు' అని తేజస్వి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్నారైపై ఇద్దరు గుర్తు తెలియని దుండగులు కాల్పులు



**అమృత్‌సర్:** ఇటీవల అమెరికా నుంచి వచ్చిన ఓ ఎన్నారైపై ఇద్దరు గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. కాల్పులకు ఆస్తి తగాదాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కాల్పులకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన సుఖిత్చైన్ ఇటీవలే ఇండియాకు తిరిగివచ్చారు. పంజాబ్లోని అమృత్సర్ జిల్లాలో డబుర్జి గ్రామంలో కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో తలకు తలపాగా కట్టుకుని, మోటర్ సైకిల్పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించారు. బాధితుడుని తుపాకితో బెదిరించి మరో గదిలోకి వెళ్లాలన్నారు. అందుకు నిరాకరించడంతో ఇద్దరు దుండగులు కాల్పులు జరిపారు. ఘటన సమయంలో బాధితుడి కుటుంబసభ్యులు ఇంట్లోనే ఉన్నారు. కాల్పుల అనంతరం దుండగులు పారిపోయారు. స్థానికులు బాధితుడిని ఆసుపత్రికి తరలించారు.అమెరికా నుంచి వచ్చిన బాధితుడు ఇటీవలే ఓ హోటల్, లగ్జరీ కారు కొనుగోలుకు ప్రయత్నించారు. ఈ లావాదేవీలకు సంబంధించి వ్యవహారంలోనే కాల్పులు జరిపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాల్పుల దృశ్యాలు రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని రికవరీ చేసుకున్నామని, కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు.

## ఇప్పటి వరకు ఏ కోర్టు స్టే ఇవ్వలేదు

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**విశ్వంభర, హైదరాబాద్ :** మాదాపూర్ లోని 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు.. "తుమ్మడికుంట ఎస్టీఎల్, బఫర్ జోన్ల లోని ఆక్రమణలు హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కూల్చి వేశారు.. తుమ్మిడి కుంట లోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి.. చెరువు లోని ఎస్టీఎల్లో ఎకరా 12 గుంటలు, బఫర్ జోన్ పరిధి లోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ నిర్మించారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు లేవు.. బీఆర్ఎస్ కోసం ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది. సంబంధిత అధికారులు బీఆర్ఎస్ కు అనుమతించ లేదు. తుమ్మడి కుంటపై 2014లో హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చింది. నోటిఫికేషన్ తర్వాత ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టుకు వెళ్లింది. చట్టబద్ధంగా ఉండాలని గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. 2017లో ఎస్టీఎల్ సర్వే నివేదికపై కేసు పెండింగ్ లో ఉంది. ఎన్ కన్వెన్షన్ కు సంబంధించి ఇప్పటి వరకు ఏ కోర్టు స్టే ఇవ్వలేదు.. ఎస్టీఎల్, బఫర్ జోన్ కు సంబంధించి ఎన్ కన్వెన్షన్ తప్పుదోవ పట్టించింది. తప్పుదోవ పట్టించి వాణిజ్య కార్యక్రమాలు సాగించింది" అని రంగనాథ్ వివరించారు..

## ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా..

### ఏకకాలంలో 2 లక్షల మాఫీ చేయాలని డిమాండ్



**విశ్వంభర, ఆర్మూర్:** ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు.ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తోపాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు.

# ఉద్యోగుల సామాజిక భద్రతకు ఏకీకృత పెన్షన్ పథకం

- కేంద్ర కేబినెట్ ఆమోదం..
- సుమారు 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి
- 25 ఏళ్లు పనిచేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుంది
- వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**ఢిల్లీ:** కేంద్ర కేబినెట్ మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బయో ఈ-3 విధానంతోపాటు విజ్ఞానాధార పథకం, 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సంబంధిత వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ఉద్యోగుల సామాజిక భద్రత కోసం కేంద్రం యూనిఫైడ్ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. దీనిద్వారా సుమారు 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి పొందుతారన్నారు. దీని కోసం రూ.10,579 కోట్ల వ్యయం అవుతుందన్నారు. బయోమాన్యుఫాక్చరింగ్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం బయో ఈ-3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్మెంట్, ఎంప్లాయ్మెంట్)ను తీసుకొస్తోంది. పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవం రాబోతోందని కేంద్రమంత్రి చెప్పారు. బయోటెక్నాలజీ, బయోసైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలున్నాయన్నారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణలు, సాంకేతికత అభివృద్ధి వంటి విభాగాలను ప్రస్తుతం 'విజ్ఞాన్ ధార' అనే ఏకీకృత స్కీమ్లో విలీనం చేశారు. సంబంధిత విభాగాలన్నింటిని ఒకే గొడుగు కిందికి తీసుకురావడం ద్వారా సమర్థంగా నిధుల వినియోగం, ఉప పథకాలు/ కార్యక్రమాల మధ్య సమన్వయం సాధ్యమవుతుందని కేంద్రం భావిస్తోంది. కొత్త పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్..

ప్రభుత్వ ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ స్కీమ్ కోసం డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కొత్త పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ప్రారంభించాలని నిర్ణయించింది. కేంద్రమంత్రి వర్గం సమావేశంలో కొత్త పెన్షన్ స్కీమ్‌పై ఏకాభిప్రాయం కుదిరింది. ఎన్‌పీఎస్ పథకాన్ని మెరుగుపరచాలని దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఎప్పటి నుంచో డిమాండ్ ఉందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఇందులో సంస్కరణల కోసం ఏప్రిల్ 2023లో ప్రధాని నరేంద్ర మోదీ ఓ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. కమిటీకి డాక్టర్ సోమనాథన్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. .

కమిటీ వందకుపైగా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు జరిపిందని.. దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ అంశాన్ని ప్రధాని సీరియస్‌గా తీసుకున్నారని.. కమిటీ సిఫారసు మేరకు ఏకీకృత పింఛన్ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఇక 25 ఏళ్లు పనిచేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూపీఎస్ స్కీమ్ ద్వారా 23లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి పొందనుండగా.. ఏప్రిల్ 1, 2025 నుంచి అమలులోకి రాబోతున్నది. పదేళ్లు సర్వీస్ చేసిన వారికి రూ.10వేల పెన్షన్ వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యలకు 60శాతం పెన్షన్ ఇస్తారని పేర్కొన్నారు. సర్వీస్‌లో 25 సంవత్సరాలు పూర్తయిన వారికి పూర్తి పెన్షన్ స్కీమ్‌ని కేంద్రం తెచ్చింది. మరో వైపు కేంద్ర ప్రభుత్వం బయో ఈ-3 విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) సమీకృత కేంద్ర రంగ పథకం 'సైన్స్ స్ట్రీమ్'లో విలీనమైన మూడు ప్రధాన పథకాలను కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 'విజ్ఞాన్ ధార' పథకం ప్రాథమిక లక్ష్యం దేశంలో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించిన పర్యావరణ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం శాస్త్ర, సాంకేతికతలో సామర్థ్య పెంపుతో పాటు పరిశోధన, ఆవిష్కరణ-సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం. ఈ పథకం అమలు విద్యాసంస్థల్లో పూర్తిగా సన్నద్ధమైన పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాలలను ప్రోత్సహించడం ద్వారా దేశంలోని శాస్త్ర సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనున్నది.




## వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సీబీఐ దర్యాప్తు ముమ్మరం

### నిందితుడిని మొదలైన పాలీగ్రాఫ్ పరీక్షలు

**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నిందితుడు సంజయ్ రాయ్ సహా మరో ఆరుగురికి శనివారం పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు సంజయ్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా జైల్లో ఉండగా.. అక్కడే లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు.ఇక, ఈ కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్కు కూడా నేడు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం కోల్కతా చేరుకుంది. ప్రస్తుతం ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి.

**ఏంటీ పాలీగ్రాఫ్ (లై-డిటెక్టర్) పరీక్ష..**

పాలీగ్రాఫ్ టెస్టునే లై డిటెక్టర్ అని కూడా పేర్కొంటారు. దర్యాప్తు అధికారులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితులు నిజాలు చెబుతున్నారా లేదా అబద్ధమాడుతున్నారా? అనే విషయాన్ని దీని ద్వారా గుర్తించవచ్చు. ఇందులో ఎటువంటి ఔషధాలు, మత్తు మందులు వినియోగించరు. కేవలం వ్యక్తి శరీరానికి కార్డియో-కఫ్లు లేదా తేలికపాటి ఎలక్ట్రోడ్లతోపాటు ఇతర పరికరాలు మాత్రమే అమర్చుతారు. వీటితో ఆ వ్యక్తి బీపీ, శ్వాసక్రియ రేటును పర్యవేక్షిస్తారు. నిందితుడు సమాధానాలు చెప్పే సమయంలో వారి శరీరం ఎలా స్పందిస్తుందో వీటివల్ల తెలుసుకోవచ్చు. ఒకవేళ నిందితుడు అబద్ధం చెప్పినప్పుడు అతడి శరీరంలో మార్పులు కనబడతాయి. ముఖ్యంగా బీపీ, శ్వాసక్రియ రేటు మారుతుంది. తద్వారా నిందితుడు చెప్పేది వాస్తవమా..? కాదా? అని వాటికిచ్చిన నంబర్ ఆధారంగా దర్యాప్తు అధికారులు గ్రహిస్తారు. అయితే, ఇందులో వ్యక్తి వాస్తవాలను దాచేందుకు ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరీక్షను 19వ శతాబ్దంలో ఓ ఇటలీ క్రిమినాలజిస్ట్ తొలిసారి వినియోగించినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

## దేశంలో తొలిసారిగా పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ ప్రయోగం

### నింగిలోకి దూసుకెళ్లిన 'రూమీ-1



**చెన్నై:** దేశంలో తొలిసారిగా పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ ప్రయోగం శనివారం జరిగింది. చెన్నై ఈసీఆర్లోని తిరువిడంద్తై తీర గ్రామం నుంచి 'రూమీ-1 అనే చిన్న రాకెట్ ఈ ఉదయం నింగిలోకి దూసుకెళ్లింది. స్పేస్ జోన్ ఇండియా సంస్థ తయారుచేసిన ఈ రాకెట్ శకలాలను సేకరించి తిరిగి వినియోగించుకోనున్నారు. దాదాపు 80 కిలోల బరువున్న ఈ రాకెట్ను హైడ్రాలిక్ మొబైల్ కంటైనర్ లాంచ్పాడ్పై నుంచి ప్రయోగించారు. ఇది కిలోకన్నా తక్కువ బరువున్న మూడు క్యూబ్ ఉపగ్రహాలు, 50 పికో శాటిలైట్లను మోసుకుని ఉప కక్ష్య పథంలోకి దూసుకెళ్లింది. వాతావరణ పరిస్థితులు, కాస్మిక్ రేడియేషన్, యూవీ రేడియేషన్, గాలి నాణ్యత తదితరాల్ని క్యూబ్ ఉపగ్రహాలు సేకరించనున్నాయి. నింగిలో కంపనస్థాయి, ఓజోన్ పొర పరిస్థితిని, ఇతర పర్యావరణ పరిస్థితుల్ని పికో ఉపగ్రహాలు గుర్తించనున్నాయి.

**పునర్వినియోగం ఇలా..**

కంటైనర్ తరహా మొబైల్ లాంచ్పాడ్ నుంచి ప్రయోగించిన తర్వాత భూఉప కక్ష్యలోకి ఉపగ్రహాలు వెళ్లేలా రాకెట్ (Reusable Hybrid Rocket) పైకెళ్లింది. అక్కడికి వెళ్లేలోపు శకలాలు తిరిగి భూమికి చేరేలా రాకెట్లోనే పారాచూట్లను ఉంచారు. నిర్ణీత దూరం వరకు వెళ్లాక.. శకలాలు కిందకు జారి, భూమికి కొంత ఎత్తుకు చేరేసరికి పారాచూట్లు తెరచుకొని సురక్షితంగా దిగడం దీని సాంకేతికత. సెన్సార్ల సాయంతో ఆ శకలాల్ని సేకరించి తిరిగి మరో రాకెట్ వినియోగానికి వాడతారు. తద్వారా ప్రయోగ ఖర్చు బాగా తగ్గుతుందని స్పేస్ జోన్ ఇండియా (Space Zone India) సీఈవో ఆనంద్ మేఘలింగం గతంలో తెలిపారు.




## ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలి: మంత్రి పొన్నం

**విశ్వంభర, హైదరాబాద్:** ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కళాభవన్‌లో సంస్థ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాల్గొన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్ట లక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచెల్లెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు.ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు.

## బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డికి కేటీఆర్ పరామర్శ

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పరామర్శించారు. గత కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతోను కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పారని కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ సీనియర్ నేత అయిన జిట్టా బాలకృష్ణారెడ్డి బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరి ఆయన నెల రోజులుగా చికిత్స తీసుకుంటున్నారు. వైద్యులు ప్రస్తుతం ఐసీయూలో ఉంచి ఫ్లూయిడ్స్ అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు.



# ఉచిత బస్సు ప్రయాణంలో పురుషులకు జీరో టికెట్ తీసుకోవాలి



**విశ్వంభర, కొల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కేవలం మహిళలకే కాకుండా పురుషులు కూడా జీరో టికెట్ అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు లో సీటింగ్ కెపాసిటీ 59 ఉండగా మహిళలకు ఉచిత బస్సు పెట్టడం వలన 170 మంది మహిళలు పని ఉన్నా లేకున్నా దూర ప్రాంతాలకు వెళ్లాలన్నా బస్సు ఉచిత కాబట్టి బస్సులో ఎక్కుతూ టికెట్లు తీసుకున్న పురుషులకు కనీసం ఒక్క సీటు ఇవ్వకుండా వాళ్లను నిల్చోబెట్టడం ఎంతవరకు సమంజసం అని డీకే మాదిగ ప్రభుత్వం పనితీరును తీవ్రంగా విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం లాగా అందరు సమానమే కాబట్టి అందరికీ పురుషులకు మహిళలకు జీరో టికెట్టు వర్తింపచేయాలని డీకే మాదిగ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో మహిళలకు కేటాయించిన సీట్లలోనే కూర్చోవాలని బస్సులో రాసి బోర్డ్ పెడుతున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పురుషుల సీట్లలో వాళ్లే కూర్చుని పురుషులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని డీకే మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు! కాబట్టి ఏది ఏమైనా ముఖ్యమంత్రి పురుషులకు జీరో టిక్కెట్ వర్తింపజేయాలని లేనియెడల పురుషులకు హాఫ్ టికెట్ కేటాయించాలని భారత రాష్ట్ర సమితి తరపున ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ పురుషులను ఇబ్బంది పెట్టకుండా వాళ్లకు కూడా ఖచ్చితంగా జీరో టిక్కెట్ వర్తింపజేయాలని లేనియెడల ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక రేవంత్ రెడ్డికి వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కలర్ మహేష్, రాజు ప్రవీణ్ నవీన్ పాల్గొన్నారు.

## 27న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘనపురం మండలం కోటగుళ్ళు గణపేశ్వరాలయానికి వస్తున్నారని తెలిపారు. పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు వారికి కేటాయించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దేవాలయ పరిసరాలు పరిశుభ్రం చేయాలని డీపీఓకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారులలో గుంతలు లేకుండా మరమ్మత్తులు నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బందికి పాసుల జారీ చేస్తామని పాసులు లేకపోతే అనుమతించరని, ప్రతి ఒక్కరు వీ.ఐ.పీ ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఉంటుందని విధులు నిర్వహించే సిబ్బంది తప్పని సరిగా పాసులు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీపీఓ నారాయణ రావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీఓ శామ్యూల్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, డీఎస్పీ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## మిద్దెల జితేందర్‌ను ఘనంగా సన్మానించిన

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ కొదుమూరి దయాకర్



**విశ్వంభర, హైద్రాబాద్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా మిద్దెల జితేందర్ భాద్యతలు స్వీకరించి నేటికీ సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీభవన్ లో సేవాదళ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ కోదుమూరి దయాకర్ ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ముఖ్య లక్ష్యంగా మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. బ్రిటిష్ వలస పాలకులను తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన సంస్థలలో ముఖ్యమైన సంస్థ సేవాదళ్ అని కొనియాడారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన అఖిల భారత కాంగ్రెస్ సేవాదల్‌లొ నేను పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని కోదుమూరి దయాకర్ అన్నారు.

## రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలి :

### పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** హైదరాబాదులోని బాలానగర్‌లో ఆగస్టు 31 సెప్టెంబర్ 1న రెండు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అందరూ జిమ్ కోచ్‌లకు, జిమ్‌ప్రోప్రైటర్స్ మీ జిమ్‌లో ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి కనబరిచినటు వంటి క్రీడాకారులను 26వ తేదీ లోపు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డికి పూర్తివివరాలను పంపించాలనికోరారు. బంగారుపతకాలు సాధించిన విద్యార్థులకు అక్టోబర్ నెలలో గోవాలో జరిగే నేషనల్ బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు. జీవీ రామిరెడ్డి **9966588688** నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

# పది సంవత్సరాల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్

## రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది: తాళ్లపల్లి రమేష్

**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు, రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మా అని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని, అది మీరు గుర్తించాలని కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. గత మీ ప్రభుత్వంలో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా. లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకుల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకులలో జమ చేసినారు. ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు బీఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగిందని. ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలే దు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని రమేష్ తెలిపా రు. మిగిలిన అర్హులైన రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివే దిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలి పారు. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇ వ్వాలని అన్ని బ్యాంకులను పభుత్వం ఆదేశించడం జరిగిం దన్నారు. బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆల స్యంగా జరుగుతుందని. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరారు. కొంతమంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఏందుకు మాట్లాడలేదో తెలపాలని ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గ రైతుల సమస్యలు ఉంటే స్థానిక ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు వద్దకు వస్తే వ్యవసాయ అధికారులుతో మాట్లాడి న్యాయంచేస్తామని భరోసా ఇస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ హామీ ఇచ్చారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని, ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను సకాలంలో గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలి అన్నారు. ప్రజలకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రబలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు, డబ్బాలు, కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి చెందుతాయని వాటిని తొలగించాలి అని, చెత్తా చెదారం లేకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది అని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఏర్పడిన ప్రభుత్వ ఆసుపత్రికి రావాలి అని 24 గంటలు అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మానవత్వంతో సేవలందిస్తున్నారు అని ఆసుపత్రిలో డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్ రక్త కణాల పరీక్షలతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి అనిరోగి పరిస్థితిని బట్టి పూర్తిస్థాయిలో వైద్యం అందించడానికి కృషి చేస్తున్నాం డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విశ్వంభర, ఆమనగల్:** ఆమనగల్లు పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు వందమందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. గోపిక, శ్రీకృష్ణుల వేషధారణలో చాలా చక్కగా అలంకృతులై వచ్చిన చూపరులను అలరించారు. విద్యార్థులు ఉట్ల కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, కరస్పాండెంట్ సుజాత సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ సావిత్రి, ఉపాధ్యాయులు శర్మ , చెన్నయ్య , హైమావతి, శ్రీజన్య, మమత, తేజ, అలేఖ్య, మధు శ్రీ యాద య్య, శ్రీశైలం, లక్ష్మి, మేఘన స్వప్న ,సాయి ప్రియ, రాజేశ్వరి, నందిని, అనూష, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రాథమిక పాఠశాలలు

## సంఖ్య లేదని ఎస్ జీ టీలను హైస్కూలు కు డిప్యూటేషన్



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రమాదంలో పడే పరిస్థితి ఎదురవుతుంది. కారణం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండదని, ఎస్జీటీలను ఉన్నత పాఠశాలకు డిప్టేషన్ పై పంపడమే ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు నేడు ప్రాథమిక పాఠశాల దుస్థితి ఎలా ఉందంటే పది మంది పైన పిల్లలు ఉన్నా ఒకే ఒక టీచర్ వెల్లాలిసిందే. ఈ కారణంతో పెరుగుతున్న సింగిల్ టీచర్ బడులు. ఆ టీచర్ సెలవు పెడితే బడి బంద్. సీ.ఆర్.పీ లు ఉన్నదే ఇద్దరు ముగ్గురు వారు ఎన్ని బడులకు పోతారు. ఒక్కరే టీచర్ అంటే నువ్వు ఏడ చదువు చెప్పుతావు, నువ్వు రాని రోజు మా పిల్లల పరిస్థితి ఏంది అని తల్లిదండ్రులు ప్రశ్న. వెళ్లి పోతున్న పిల్లలు. 1వ తరగతిలో స్టేట్ మొత్తం 70 వేలు, ఏ జిల్లా చూసినా గరిష్టంగా 2500 మంది పిల్లలు మాత్రమే చేరారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆలోచించాలి. సింగిల్ టీచర్ అంటే మొత్తం 18 సబ్జెక్ట్ లు చెప్పాలి. తల్లిదండ్రులు నమ్మే పరిస్థితి లేదు. ఒక్కసారి పిల్లలు ప్రైవేటుకు పోతే మళ్ళీ తిరిగిరారు. అందరికీ తెలుసు అసలు నిజం పీఎస్ పునాది అని, పునాది లేకుండా ఎంత పెద్ద మేడ కట్టినా నిలబడదు. కానీ దాని గురించి మాట్లాడరు, చెప్పరు. ఇలాగే సాగితే అసలు ప్రాథమిక పాఠశాలలు ఉంటాయా అని భయం పట్టుకుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రాథమిక పాఠశాలను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలి. ఇది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వేదన.

# హైదరాబాద్ టు నాగపూర్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన రైతులు



**విశ్వంభర, నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా పరిధిలో ఆర్మూర్, మామిడిపల్లి చౌరస్తాలో రైతులు మహాధర్నా నిర్వహించారు. ఎటువంటి నిబంధన లేకుండా రైతులకు సంబంధించిన రుణమాఫీని మాఫీ చేయాలని వారు రోడ్డెక్కారు. వేలమంది రోడ్డుపైకి వచ్చి హైదరాబాద్ టు నాగపూర్ వెళ్లే జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మినహా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటి

## – మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి



**విశ్వంభర, వికారాబాద్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో శనివారం వికారాబాద్ మున్సిపాలిటీ లోని వివిధ వార్డులకు సంబందించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా 10 లక్షల రూపాయల విలువ చేసే 37 చెక్కులను ఇవ్వడం జరిగింది. నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ గడ్డం ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జైదుపల్లి మురళి, రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దొడ్ల బుచ్చయ్య, వసంత్ కుమార్, సంతోష్, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్‌లు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్య డీమ్డ్ టు ది యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరెట్ పొందిన మాద ప్రసాద్



**విశ్వంభర, హైదరాబాద్:** చైతన్య డ్రీమ్ టు ది యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మాద ప్రసాద్ గౌరవ డాక్టరెట్ ను అందుకున్నారు. స్టడీ ఆఫ్ ఎన్హాన్స్ ఆట్రిబ్యూట్ బెస్ట్ ఎన్క్రిప్షన్ అండ్ క్రిప్టోగ్రఫీ మెథడ్స్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశంపై ప్రొఫెసర్ ఎం జగదీశ్వర్ పర్యవేక్షణలో మాద ప్రసాద్ పరిశోధనలు చేశారు. యూనివర్సిటీ కులపతి డాక్టర్ సీ హెచ్ వీ పురుషోత్తం రెడ్డి మాద ప్రసాద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, రీసెర్చ్ డీన్ ఆచార్య టీ క్రిస్టోఫర్, రిజిస్టర్ ఆచార్య రవీందర్ డీన్ సైన్స్ ఆచార్య ఎం సుందర్ రామ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య యం జగదీశ్వరరావు ఇతర అధ్యాపకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు పాల్గొన్నారు.

# బోరబండ ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

**విశ్వంభర, హైదరాబాద్:** న్యాయవాది సంతోష్ కుమార్ పై బోరబండ పోలీసుల అనుచిత ప్రవర్తనను జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ గా తీసుకుంది. న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించిన బోరబండ పోలీస్ స్టేషన్ ఎస్సై సర్దార్ జమాల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ లకమిషనర్ కొత్తకోట శ్రీనివా సరెడ్డిని ఆదేశించింది. 8 వారాల్లో తీసుకున్న చర్యలు గురించి తెలుపాలని, బాధితుడైన న్యాయవాది సంతోష్కుకూడా ఈ విషయాన్ని తెలుపాలని కమిషన్ సూచించింది. ఈ నెల 16న బోరబండలో నివాసముండే న్యాయవాది సంతోష్కు మార్పై పోలీసులు దౌర్జన్యం చేసిన ఘటన బయటకు రావడంతో దీనిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే.

# దివ్యాంగ క్రీడలకు సమ ప్రాధాన్యం

## - స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రాబోయే నూతన క్రీడా విధానంలో దివ్యాంగుల క్రీడలకు సముచిత ప్రాధాన్యత దక్కేలా పాలసీని రూపొందిస్తామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేనారెడ్డి అన్నారు. శనివారం రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ, దివ్యాంగ క్రికెట్ లో వివిధ రకాలుగా సేవలు అందజేసిన వారికి సన్మాన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాలు ఏపీ జితేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత దక్కేలా అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టబోతున్నట్లు కేవలం మాటలు చెప్పడం కాకుండా చేతల ద్వారా అది నిరూపించబోతున్నారని ఆయన వివరించారు. నూతన క్రీడా విధానంలో అన్ని క్రీడలకు, అన్ని రంగాల వారికి సమ ప్రాధాన్యత దక్కేలా చర్యలు తీసుకుంటామని ఒక సమగ్రమైన పటిష్టవంతమైన క్రీడా విధానాన్ని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. దివ్యాంగుల క్రీడలకు స్పోర్ట్స్ అథారిటీ తరఫున కావలసిన సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. పారా అథ్లెట్స్ కు కావలసిన సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇన్ తెలంగాణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీ. శ్రీధర్, కే. అనిరెడ్డిలు పాల్గొన్నారు.




# జన సమర్థ ప్రదేశాల్లో

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలో జన సమర్థ ప్రదేశాల్లో తప్పక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్, మెడికల్ కాలేజీతో పాటు పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాల అదుపుతో పాటు, నేరస్తులను గుర్తించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కమండ్ అండ్ కంట్రోల్ ద్వారా 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇల్లు, ఆఫీసు, ముఖ్య కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇలా చేయడం ద్వారా భద్రతా, నిఘా పెంచుకోవచ్చని ఎస్పీ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం అవరమని ఎస్పీ పేర్కొన్నారు.

## వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

### ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్ గుప్త




**విశ్వంభర, నాగోల్:** వ్యాపారస్తులు వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శనివారం వనస్థలిపురం లోని గణేష్ కాన్ఫిడెన్స్ హాల్ లో జరిగిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మొదటి ఇన్స్టలేషన్ ప్రోగ్రాం ఆఫ్ ఐ సీ ఐ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఈజ్ వెల్ చాప్టర్ ఫౌండర్ ప్రెసిడెంట్ నంద కిషోర్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు వ్యాపార రంగంలో నూతన ఉత్తేజాన్ని, ప్రేరణ కలిగించిన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. మనిషికి కావలసిన అన్ని రకాల ట్రైనింగ్స్, సర్వీస్, బిజినెస్ నెట్వర్క్, లీడర్షిప్ స్కిల్స్ డెవలప్మెంట్ బిజినెస్ నెట్వర్క్ స్టార్ట్ నేర్పడతాయన్నారు. ఈ ఆల్ ఈజ్ వెల్ చాప్టర్ వనస్థలిపురం అధ్యక్షులు ఎస్ జె ఎస్ నందకిషోర్ సువిధ, నాగలక్ష్మి, శ్యాంసుందర్, నీరజ్, డాక్టర్ నవీన్, సతీష్, భావన శ్రీనివాస్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు స్వీకరించారు అని అన్నారు. మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా పాల్గొన్నారు.

## డ్రగ్స్ తయారీ కేంద్రంపై పోలీసులు దాడులు



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ నారపల్లి దివ్యనగర్ లో డ్రగ్స్ తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన మీనా శ్రీనివాస్ ఓ ఫార్మా కంపెనీలో కెమిస్ట్ గా పని చేస్తున్నాడు. కొద్దికాలంలోనే కోటీశ్వరుడు ఎలా అవ్వచ్చు అనే చెడు ఆలోచనతో తన స్నేహితులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాడి లక్ష్మన్ ను సంప్రదించాడు. డ్రగ్స్ తయారీకి ఆర్థిక సాయం అందించగా కూకట్పల్లి నర్మదా కెమికల్ యజమాని రాజేశ్వరరావును అల్ప్రాజోలం కావలసిన ముడి సరుకులను సేకరించారు. తన స్నేహితుడు సునీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధి నారపల్లిలో డ్రగ్స్ తయారు చేస్తుండగా రెండు రోజుల పాటు పోలీసుల రెక్కి నిర్వహించి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. 30 లక్షల విలువైన మూడు కిలోల అల్ప్రాజోలంతో పాటు ముడి సరుకులు స్వాధీనం చేసుకొని ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఎఫ్ టీ ఎల్‌లో నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోవాలి



**విశ్వంభర, బడంగ్పేట్:** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించుకున్న ఇండ్లపైన, పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ల పైన, ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడుతున్న వాటి పైన, మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువుల దగ్గర ఏదైతే ఎఫ్ టీ ఎల్‌లో నిర్మించుకున్న వాటిపైన, నాళాలు కబ్జాలు చేసి ఇండ్లు నిర్మించుకున్న వాటిపైన, షాపింగ్ కాంప్లెక్స్‌ల పైన, వివిధఅక్రమాలపై హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, ముత్తంగి కరుణానిధి, నీలా రవినాయక్, మొక్క నందకుమార్, చెవ్వ మణెమ్మ, అరుణ ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ కుమార్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ కమిషనర్ వెంటనే స్పందించి ఆ ఏరియాని పర్యవేక్షించి త్వరలోనే వాటిపైన తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది అని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**విశ్వంభర, మేడిపల్లి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ గౌతమ్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బొమ్మ కళ్యాణ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ కాలనీ వాసులు రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులకు కూడా రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ప్రజలను దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణము దాదాపు 100 మీటర్ల పొడవు 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని అన్నారు. అంతే కాకుండా డివిజన్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని దానిని పరిష్కరించే దిశగా కాలనీ వాసులం అందరం కలిసి పరిష్కరణ దిశగా వెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కాలనీ అధ్యక్షులు దుర్గయ్య, ముత్యాలు, సారయ్య, వెంకటేష్, అంబేద్కర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సత్యం చారి, సలహాదారులు ఎస్కే యాకుబ్, అంబాల అరవింద్ గౌడ్, సంయుక్త కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి రికార్డు సాధించిన విద్యార్థిని శ్రీ వైష్ణవి



**విశ్వంభర,రంగారెడ్డి:** వివేక విద్యా భారతి పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని గంజి శ్రీ వైష్ణవి ప్రపంచంలోని అన్ని దేశాల పేర్లు కేవలం 13 నిమిషాలలో వ్రాసిన అతి పిన్న వయస్కురాలుగా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు, మెడల్ అందుకుంది. దీనికి గాను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే. శశాంక్, డీఈఓ సుశీంద్ర రావు వైష్ణవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేక విద్య భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ మహముద్, కరస్పాండెంట్ గోల్డ్ శీనువాసులు, అవ్వారి శివలింగం (అస్మా జిల్లా వర్కింగ్ అధ్యక్షులు) శృతిలయ, కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాసు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మార్కెటింగ్ శాఖ సెంట్రల్ కమిటీ



**విశ్వంభర, ఎల్బీనగర్:** కలెక్టర్ సత్య శారదను రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సెంట్రల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, ముక్తంలు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకు ముందు వరంగల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి. నిర్మల, మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా కనకాపూర్ ప్రాథమిక పాఠశాల



**విశ్వంభర, నిర్మల్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది. పాఠశాలలో మందు బాబులు రాత్రి వేళల్లో బర్త్ డే పార్టీలు చేసుకుంటూ మద్యం సేవిస్తున్నారని పాఠశాల ప్రధాన పాధ్యా యులు గ్రామ ప్రజలకు తెలియజేశారు. పలుమార్లు చెప్పిన కూడా గ్రామ ప్రజలు పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు వాపోయాడు. ఇప్పటికైనా ఈమందుబా బుల ఆగడాలను ఆపాలని, సీసీ కెమెరాలు పెట్టాలని పాఠశాల ప్రధాన పాధ్యాయులు గ్రామ ప్రజలను కోరారు.

## పోచమ్మ ఆలయ కమిటీకి విరాళం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల మండల కేంద్రంలోని పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా పోచమ్మ ఆలయ ఉత్సవ కమిటీకి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ ద్వారా 30 వేల రూపాయలు లక్ష్మయ్య, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ 10 వేల రూపాయలను అందజేసినట్లు పేర్కొన్నారు. వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ కడ్తాల పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాలఏర్పాట్లు పూర్తి చేయాలని ఉత్సవ కమిటీని కోరారు. ఈ బోనాల ఉత్సవాలను కమిటీ సభ్యులు, భక్తులు ప్రతి ఒక్కరు ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా ఐకమత్యంతో విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ బస్సులు సమయానికి

### రావడం లేదని విద్యార్థుల ధర్నా



**విశ్వంభర, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో శనివారం విద్యార్థులు బస్సులను నిలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు సరైన సమయంలో బస్సులు రాకపోవడం వల్ల మేము కళాశాలకు లేటుగా వెళ్లడం వల్ల క్లాసులు మిస్ అవుతున్నామని అందుకే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించమని, ఎన్నిసార్లు డిపో మేనేజర్ కి చెప్పినా కూడా మమ్మల్ని పట్టించుకోవడంలేదని ఇలా అయితే మా చదువులకు ఆటంకాలు కలుగుతుందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి 7:30 గంటల వరకు మాకు బస్సు వచ్చే విధంగా ఆర్టీసీ డిపో మేనేజర్స్ స్పందించాలని వారు పేర్కొన్నారు. కామారెడ్డి ఆర్టీసీ డీఎంకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదని విద్యార్థుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం మొత్తానికే బస్సుస్ లేవు కావున మాకు బస్సు కావాలి అని ఇంటర్ విద్యార్థులకు బస్సు లేక చాలా కష్టం అవుతుంది. మళ్ళీ యథావిధిగా మాకు ఉదయం శెట్టల్ గా ఇస్సనగర్, మల్కాపూర్ బస్సు వేయాలని కోరారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన




**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్‌కాలనీ కృషి స్కూల్‌లో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బంది. స్కూల్ డైరెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా దానిని ఎదుర్కోవాలి, ప్రమాదానికి గురైన వ్యక్తులను ఏ విధంగా కాపాడాలి, ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ముందు జాగ్రత్తగా, వస్త్ర దుకాణంలో, హాస్పిటల్, ఫ్యాక్టరీలలో, ప్రతి ఒక్కరు అగ్నిమాపక పరికరాలను ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించినందుకు ఫైర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఫైర్ సిబ్బంది పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాస గృహంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయుల వినతి పత్రం సమర్పించగా ఆయన పై విధంగా స్పందించారు. పెద్ద శంకరంపేటలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ముఖ్యంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వీటితోపాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా కస్తూర్బా విద్యాలయ పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ పాడైపోవడం వల్ల పందుల బెడద ఎక్కువైందని, కనీసం పాఠశాల ప్రహరీ గోడను నిర్మించాలని అది నేటికి పూర్తి కాలేదని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోలార్ పలకలు నేషనల్ రహదారి నిర్మాణ సమయంలో వాటి శబ్దాల తాకిడికి రాళ్లు పడి సోలార్ పలకల పగిలిపోయాయని వాటిని పునరుద్ధించాలని కోరారు. పాఠశాలకు వెళ్లే రహదారి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్న వర్షం పడితే మోకాళ్ళ లోతు నీళ్లు నిలుస్తున్నాయని, పాఠశాలకు ఒకవైపు ప్రహరీ కూడా లేనందువల్ల పాఠశాలకు భద్రత కరువైందని, ఈ విషయమై తగు చర్యలు గైకొనాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రెండు పాఠశాలలతో పాటు మండలంలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జెడ్పీ హెచ్ ఎస్.. కేజీవీబీ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, నాగరాణి, జిల్లా పీఆర్టీయూ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి, ఉపాధ్యాయులు సత్య కుమార్, ప్రసన్న, గోపి, భాస్కర్ రజిత ఉన్నారు.

## సన్ షైన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**విశ్వంభర, చండూర్:** స్థానిక సన్ షైన్ హైస్కూల్ లో కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ కలిసి కరస్పాండెంట్ కోడి వెంకన్న ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు గోపిక, శ్రీకృష్ణుని వేషధారణతో నృత్య ప్రదర్శనలు, కోలాటాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను అందరూ కలిసి జరుపుకోవడం, ఉట్లు కొట్టడం వంటి కార్యక్రమాలతో విద్యార్థినీ విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేసారు. ఇలాంటి కార్యక్రమాల వలన సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అన్నారు. పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంకల్ప్ విద్యాపీఠంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**విశ్వంభర, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో శనివారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణునితో గోపికలు నృత్యం చేస్తూ ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి పండగను పురస్కరించుకొని చేపట్టిన ఈ వేడుకలు పాఠశాలలో అంగరంగ వైభవంగా చేపట్టారు. కృష్ణాష్టమి వేడుకలను అందరూ కలిసి జరుపుకోవడం , ఉట్లు కొట్టడం వంటి కార్యక్రమాలతో విద్యార్థినీ విద్యార్థులకు పండుగ విశిష్టతను పాతపాశాల యాజమాన్యం తెలియజేసారు. ఇలాంటి కార్యక్రమాల వలన సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట



**విశ్వంభర, తలకొండపల్లి:** ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి అని తలకొండపల్లి బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ చెన్నంపల్లి గ్రామంలో నూతన పోచమ్మ ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీ.ఆర్. ఎస్ పార్టీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్, అంబాజీ మాజీ ఉప్పసర్పంచ్‌లు మల్లేష్,అజిజ్,నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో టీచర్స్-పేరెంట్స్ సమావేశం



**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ హెడ్మాస్టర్ నిర్మల ఆధ్వర్యంలో పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి నరసింహ, రిటైర్డ్ హైస్కూల్ హెడ్మాస్టర్ బిక్షపతి, స్కూలు పూర్వ విద్యార్థి సి. హెచ్. సారయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, గురువులు బాధ్యతయుతంగా పిల్లలకు చదువు చెప్పాల్సిన అవసరం ఉందని, పిల్లల అభివృద్ధి సామాజికంగా విద్యాపరంగా ఉన్నతమైనటువంటి స్థానంలో తీర్చిదిద్ది, మన గ్రామంలోని ఈ ప్రాథమిక పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని, గ్రామ యువకులు, విద్యావంతులు అందరు కలిసి మనబడిని బాగు చేసుకునే బాధ్యత మనదే అని తెలియజేశారు. ఈ క్రమంలో పిల్లల తల్లిదండ్రులు స్కూల్లో ఉన్నటువంటి చిన్న చిన్న లోటుపాట్లను తెలియజేయగా, అన్నింటిని పరిశీలించి, త్వరలోనే పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని హెడ్మాస్టర్ తెలిపారు. గ్రామ యువకులు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ముందుకు వచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**విశ్వంభర, రామన్నపేట:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి కిష్టయ్య (50) మేస్త్రి పని చేసుకుంటూ రామన్నపేటలో నివాసం ఉంటున్నాడు. రామన్నపేట నుండి తన వాహనం పై చిట్యాలకు వెళుతుండగా ఐడీయల్ ఫ్యాక్టరీ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** తెలంగాణ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ అర్హులైన ప్రతి ఒక్కరి రైతుకు రుణ మాఫీ చేయాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల తహసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. గత ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు ఒకే విడతలో మాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. కానీ, మూడు విడతల్లో కూడా పూర్తిగా చేయలేదు. ప్రతి రైతు మండలంలో ఉన్న బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కావున వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ మహారాజ్, ఉపాధ్యక్షులు మల్లేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి నరేందర్ మహారాజు, సహాయ కార్యదర్శి సండ్ల స్వామి మహారాజ్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో సవరణల కోసం అవకాశం



**విశ్వంభర, భూపాలపల్లి:** ఓటర్ల జాబితాలో సవరణల కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫోటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అక్టోబర్ 29 నాడు సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఆ రోజు నుండి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు 1 జనవరి 2025 అర్హత తేదీ అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను 6 జనవరి 2025 నాడు విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఓటర్ల జాబితాలో సవరణలు కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ వోలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డీ.టీ లు అబ్బాస్, ఇమామ్, ఆర్ఐ రామస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**విశ్వంభర,కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130వ డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్, కేటన్ ప్లే స్కూల్ లలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు కృష్ణుడు, సత్యభామ వేషధారణలో చేసిన నృత్యాలు, పాటలు, ఉట్టి కొట్టే విధానం తల్లిదండ్రులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోఅపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కృష్ణ భగవానుడు మనకిచ్చిన సందేశం, భగవద్గీత మానవాళికి ఎంతగానో ఉపయోగపడుతుందని దానిని మనం తప్పక ఆచరించాలని కోరారు. కృష్ణుడు చేసిన అల్లరి మన బాల్యదశలో చేశామని చెప్పారు. ప్రకృతిని కూడా మనం కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరెస్పాండెంట్ సునీత, వైస్ ప్రిన్సిపల్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**విశ్వంభర, ఘట్కేసర్:** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదయింది. అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఇరిగేషన్ ఏఈఈ పరమేశ్ మేడ్చల్ జిల్లా పోచారం కారిడాల్ పోలీస్ స్టేషన్లో పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోచారం పోలీసులు శనివారం పల్లా రాజేశ్వర్ రెడ్డి పై కేసు నమోదు చేశారుచేశారు.



## ఓపెన్ స్కూల్ నందు 10 తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలు సెప్టెంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం



**విశ్వంభర, వికారాబాద్:** ఓపెన్ స్కూల్ ద్వారా దూరవిద్య మాధ్యమంలో పదోతరగతి, ఇంట ర్మీడియట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. రెగ్యులర్‌గా చదువుకోలేని వారికోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోఆర్డినేటర్ కే. వెంకటయ్య తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కే.వెంకటయ్య ఒక తెలిపారు. ఆగస్ట్ 31 నాటికి పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు గాను విద్యార్థులు 14 సంవత్సరాలు, ఇంటర్ విద్యార్థులు 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా సప్లమెంటరీ విద్యార్థులు ఈనెల ఆగస్టు 30 వరకు ఫీజు చెల్లించాలని ఆయన అన్నారు. 25 రూపాయల ఫైన్‌తో సెప్టెంబర్ 4 వరకు, 50 రూపాయల ఫైన్ తో సెప్టెంబర్ 9 వరకు చెల్లించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వికారాబాద్ ప్రధాన ఉపాధ్యాయులు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె. వెంకటయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు **9502863645** సెల్ నంబరును ఈ కింది ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

## ప్రైవేటు వైద్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ప్రభుత్వ విధివిధానాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో ప్రైవేట్ ఆసుపత్రులు పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి జిల్లా లోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు, వైద్యశాఖ అధికారులతో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలు తెలుగు, ఇంగ్లీష్ భాషలలో వైద్య సేవలకు వసూలు చేయు ధరల పట్టిక, వైద్య సిబ్బంది వివరాలు, టెస్టుల వివరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐ.ఈ.సీ ద్వారా అందించే పోస్టర్ ను ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయాలని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట వ్యతిరేకమని, చేయకూడదని స్పష్టం చేసారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సంబంధించిన వివరాలు కేసు షీట్ లో నమోదు చేయాలన్నారు. ప్రసూతి, చిన్నారుల వైద్య సేవల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు గురించి ప్రస్తావిస్తూ డెంగీ, మలేరియా, టీబీ వ్యాధి గ్రస్తుల రికార్డులను నమోదు చేసి నివేదిక ప్రభుత్వానికి అందించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల నిర్ధారణ పరీక్షలు కేవలం రక్తపరీక్షలు, ర్యాపిడ్ టెస్ట్ ద్వారా కాకుండా జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టీ హబ్ లో ఎలీశా టెస్ట్ ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలని తెలిపారు. ప్రభుత్వం డెంగీ కేసులల్లో తప్పుడు నివేదికలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని, కచ్చితంగా డెంగీ నిర్ధారణ జరిగితే స్థానిక పంచాయితీ, మున్సిపల్, వైద్యాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ ఆధారంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, కమ్యూనిటీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధి వ్యాప్తి జరుగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ అధికారులు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేస్తారని, తనిఖీలో నిబంధనలు ఉల్లంఘన జరిచినట్లు నిర్ధారణ జరిగితే ఆసుపత్రులను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యులు ప్రయివేటు ఆసుపత్రులను తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీలో వైద్య సేవల ధరల పట్టిక, చికిత్స పొందిన వ్యక్తుల కేసు షీట్ లను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందుబాటులోకి టేకుమట్ల రాఘవరెడ్డిపేట వంతెన



**విశ్వంభర, భూపాలపల్లి:** త్వరలోనే టేకుమట్ల – రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే తొంభై శాతం నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని టేకుమట్ల – రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న వంతెన పిల్లర్లు కూలిన విషయం తెలిసిందే. అట్టి బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణ పనులను రూ.4.70 కోట్లతో చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తక్కువ సమయంలోనే వంతెన నిర్మాణంను పూర్తి చేసి, వాగవతలి తొమ్మిది గ్రామాలకు రాకపోకల సౌలభ్యం చేస్తున్న సదరు గుత్తేదారుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల అధ్యక్షుడితో పాటు పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# స్వదేశానికి చేరుకున్న ప్రధాని

○ పోలెండ్, ఉక్రెయిన్ పర్యటనలు ముగించుకుని ఢిల్లీకి వచ్చిన మోదీ..



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ పోలాండ్ , ఉక్రెయిన్ దేశాల పర్యటనలు ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. శనివారం ఢిల్లీలోని పాలం విమానాశ్రయానికి ప్రధాని చేరుకున్నారు. పోలెండ్ పర్యటనలో భాగంగా.. ఇండియా, పోలాండ్ మధ్య 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు బలం చేకూరుస్తూ పోలాండ్‌లో ప్రధాని పర్యటించారు. గత 45 ఏళ్లలో పోలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని మోదీయే కావడం విశేషం. ఈ పర్యటనలో భాగంగా డోబ్రో మహరాజ్ మెమోరియల్, కొల్హాపూర్ మెమోరియల్, మోంటే కాస్సినో యుద్ధ స్మారకం సహా పలు మెమోరియల్స్‌ను మోదీ సందర్శించి నివాళులర్పించారు. భారత సంతతి ప్రజలను కలుసుకుని భారతదేశ ప్రగతి, వసుధైక కుటుంబం ఫిలాసఫీపై చర్చించారు. పోలిష్ ప్రధాని డోనాల్డ్ టస్క్‌ను కలుసుకుని, ఇండియాపోలండ్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడాతో సమావేశమయ్యారు. పోలెండ్ కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, ఐడియాలజిస్టులను కలుసుకుని సాంస్కృతిక సంబంధాల మెరుగుపై మాట్లాడారు. పోలాండ్‌లో భారత క్రీడలను ప్రమోట్ చేసే అంశాలపై చర్చించారు. ఉక్రెయిన్ పర్యటనలో భాగంగా 1992లో దౌత్య సంబంధాలు మొదలైనప్పటి నుంచి ఆ దేశంలో పర్యటించిన తొలి ప్రధానిగా మోదీ నిలిచారు. ఆగస్టు 23న కీవ్‌లో అడుగుపెట్టిన మోదీ.. అక్కడి 'ఒయాసిస్ ఆఫ్ పీస్' పార్క్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. రష్యాతో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులకు జెలెన్‌స్కీతో కలిసి నివాళులు అర్పించారు. బాధితులకు నివాళిగా ఒక ఆటబొమ్మను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ద్వైపాక్షిక సమావేశంలో మోదీ, జెలెన్‌స్కీ పాల్గొన్నారు. పలు ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. వ్యవసాయ, మెడికల్ ప్రోడక్ట్ రెగ్యులేషన్, హ్యూమనిటేరియన్ అసిస్టెన్స్, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో సహకరించుకోవాలని నిర్ణయించారు. ఉక్రెయిన్ వైద్య అవసరాలకు మద్దతుగా BHISHM క్యూబ్స్ (మెడికల్ కిట్స్) ను జెలెన్‌స్కీకి అందజేశారు. కీవ్‌లో స్కూల్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లో హిందీ నేర్చుకుంటున్న ఉక్రెయిన్ విద్యార్థులను కలుసుకుని వారితో సంభాషించారు. ఉక్రెయిన్ ప్రజలకు భారతీయ సంస్కృతిని చేరువ చేసే ప్రయత్నాలను అభినందించారు. ఉక్రెయిన్‌రష్యా సమస్యలపై పరస్పరం చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఇందుకు ఎలాంటి సహకారం అందించేందుకైనా భారత్ సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీతో జరిపిన సంభాషణల్లో మోదీ భరోసా ఇచ్చారు.



## హైదరాబాద్‌కు వస్తుండగా పూణేలో కూలిపోయిన హెలికాప్టర్

**పూణే:** మహారాష్ట్రలో పుణే జిల్లా పౌరీ ప్రాంతంలో శనివారం హెలికాప్టర్ కూలిపోయింది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో హెలికాప్టర్ కూలింది. ఇందుకు కారణాలు తెలియరాలేదు. ప్రతికూల వాతావరణం, సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్ ముంబయి నుంచి హైదరాబాద్‌కు వస్తున్నది. ఈ హెలికాప్టర్‌లో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ఇందులో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదాన్ని పూణే రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ ధ్రువీకరించారు. గాయపడిన కెప్టెన్ ఆనంద్‌ను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. భాటియా, అమర్‌దీప్ సింగ్, ఎస్పీ రామ్‌ల పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.

## స్టీల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..

**- 22 మంది కార్మికులకు తీవ్ర గాయాలు**

**ముంబయి:** మహారాష్ట్రలో భారీ పేలుడు సంభవించింది. జాల్నాలోని స్టీల్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి 22 మందికి తీవ్ర గాయాలైనట్టు పోలీసులు తెలిపారు.. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని పోలీసు సూపరింటెండెంట్ అజయ్ కుమార్ బన్సాల్ తెలిపారు. గజ్‌కేసరి స్టీల్ మిల్లులో మధ్యాహ్న సమయంలో జరిగిన పేలుడు కారణంగా కరిగిన ఇనుము కార్మికులపై పడిందని తెలిపారు.ముగ్గురు కూలీల పరిస్థితి విషమంగా ఉండడంతో ఛత్రపతి శంభాజీనగర్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.ఇక్కడి కర్మాగారంలో స్క్రాప్ నుండి స్టీల్ కడ్డీలను తయారు చేస్తుంటారని పోలీసుల విచారణలో తెలిసింది. గాయపడిన కార్మికుల వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేస్తున్నారని మరో అధికారి తెలిపారు. కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములుకు**

## రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్**

**విశ్వంభర ,మహబూబ్నగర్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడుతున్నమహ్మదాబాద్ మండలం ఇ రాములు కు రాష్ట్ర స్థాయి  ర్పొరేషన్ పదవి ఇవ్వాలని  మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్,  ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నర్సిహులు, తాలూకా నాయకులు ఎర్ర ఆనంద్, కల్వకుర్తి మాజీ  ఎంపిటిసి రామ్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ సమాచార కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అరేళ్ళ యాదయ్యలు కోరారు.మాజీ పీసీసీ అధ్యక్షులు మల్లు అనంతరాములు కు అత్యంత సన్నిహితులు, ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క  పాదయాత్ర లో ముఖ్య భూమిక పోసించి పరిగి నియోజకవర్గం ప్రజలతో ఎంతో సన్నితంగా ఉంటు వారికీ కష్ట సుఖలాలలో వెన్నంటి ఉంటున్న ప్రజా మనిషి, అంబేద్కర్ వాది, ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో న్యాయవాది గా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. గతం లో పరిగి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా పనిచేశారు. 1986 నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఎన్నికల్లో కృషి చేస్తున్న  రాములు కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వాలని రాష్ట ప్రభుత్వాన్ని జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కోరారు.

## 'దోమలను చంపే ఐరన్ డోమ్'

**డెంగీ కేసుల వేళ ఆనంద్ మహీంద్రా పోస్ట్ వైరల్**



**ముంబయి:** దేశంలో ఈ మధ్య డెంగీ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో దోమల నివారణకు స్థానిక యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో నూ ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ క్రమంలోనే ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా  ఓ పరిష్కారాన్ని సూచించారు.. సృజనాత్మక వీడియోలు, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే ఆయన.. తాజాగా దోమలను చంపే ఓ పరికరానికి సంబంధించిన ఓ వీడియోను షేర్ చేశారు. దాన్ని 'ఐరన్ డోమ్'గా అభివర్ణించారు.చిన్న సైజు లేజర్ ఆధారిత క్యానన్ లాంటి ఈ పరికరాన్ని ఓ చైనీస్ ఇంజినీర్ అభివృద్ధి చేశాడట. గత కొన్ని నెలలుగా దీని వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నారు. తాజాగా ఈ వీడియోను ఆనంద్ మహీంద్రా  షేర్ చేస్తూ.. "ముంబయిలో డెంగీ కేసులు పెరుగుతున్న వేళ.. ఈ క్యానన్ను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నా. చైనీస్ వ్యక్తి తయారు చేసిన ఈ పరికరం దోమలను వెతికి పట్టుకుని చంపేస్తుంది. మీ ఇంటికి ఐరన్డోమ్ లాంటిది" అని రాసుకొచ్చారు.యాంటీమిసైళ్ డిఫెన్స్ సిస్టమ్ ను పోలి ఉన్న ఈ పరికరంలో ఓ రాడార్ వ్యవస్థను అమర్చారు. ఇది చుట్టుపక్కల ఉన్న దోమలను వేగంగా గుర్తిస్తుంది. ఆ తర్వాత దీనిలోని లేజర్ పాయింటర్ దోమలను చంపేస్తుంది. తొలుత ఈ వీడియోను గతేడాది డిసెంబరులో చైనీస్ మైక్రోబ్లాగింగ్ సైట్ విబోలో షేర్ చేశారు. ఓ వ్యక్తి తన ఎలక్ట్రిక్ కారులోని రాడార్ను కాస్త మార్చి ఈ పరికరాన్ని తయారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఆనంద్ మహీంద్రా దీన్ని పోస్ట్ చేయడంతో మళ్లీ నెట్టింట వైరల్ గా మారింది.

## సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**విశ్వంభర, ఎల్బీనగర్ :** న్యూ నల్లకుంట లోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు కృష్ణుడిలా, గోపికలలా వారి వేషధారణలతో అందరినీ ఆకట్టుకునే విధంగా మన యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు మరవకుండా భాగవతంలోని శ్రీకృష్ణుని లీలల గురించి పాఠశాల నిర్వాహకులు వై. వెంకట్ రెడ్డి వివరించారు. సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు మనము మన ప్రకృతిని కూడా కాపాడుకోవాలని వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎం. స్వరూప, ఉపాధ్యాయులు వీ. సరిత, తబుసమ్, మనీష, భరతి, విజయలక్ష్మి, మైథిలీ పాల్గొన్నారు.



## ఏపీ నుంచి తెలంగాణకు నిధులు ఇప్పించండి

**భట్టి విక్రమార్క**



**ఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను వివరించి సాయం చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం దిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిదులు ఇంకా రాలేదు. వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరాం.201415లో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి.. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన మొత్తం నిధులను ఆంధ్రప్రదేశ్ ఖాతాలోనే వేశారు. తెలంగాణ వాటా నిధులు తిరిగి ఇవ్వాలని కోరాం. 201920, 202122, 202223, 2023 24 సంవత్సరాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు రాష్ట్రానికి రాలేదు. ఆ నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని అడిగాం. వెంటనే స్పందించి పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం" అని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చెప్పిన 8 అంశాలపై నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించారని భట్టి చెప్పారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా భట్టి ధన్యవాదాలు తెలిపారు.

## సోపోర్‌లో ఎన్‌కౌంటర్.. ఉగ్రవాది హతం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో సోపోర్‌లో ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. భద్రతా బలగాల కాల్పుల్లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. ఉగ్రవాదుల సంచారం నేపథ్యంలో పక్కా సమాచారం మేరకు సోపోర్ పోలీసులు, 32 నేషనల్ రైఫిల్స్ సంయుక్త బృందం రఫియాబాద్, సోపోర్‌లో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. సంఘటనా స్థలంలో ఇంకా ఉగ్రవాదులు ఉన్నారని అనుమానిస్తున్నారు. మిగతా వారి జాడ కోసం బలగాలు అన్వేషిస్తున్నాయి. హతమైన ఉగ్రవాది ఎవరనేది ఇంకా తెలియరాలేదు. ఉగ్రవాదిని గుర్తించేందుకు బలగాలు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకు ముందు భద్రతా బలగాలు లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన పీవోకే నివాసిని గుర్తించి అరెస్ట్ చేశాయి.
సదరు వ్యక్తిని జహీర్ హుస్సేన్‌గా గుర్తించారు. భద్రతా బలగాలు అతన్ని పూంచ్‌లో పట్టుకున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో త్వరలోనే ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కేంద్ర ప్రభుత్వం భారీ భద్రతా బలగాలను మోహరించింది. ఇప్పటి వరకు దాదాపు 300 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. శ్రీనగర్, హంద్వారా, గందర్‌బల్, బుద్గాం, కుప్వారా, బారాముల్లా, బందిపోరా, అనంత్‌నాగ్, షోపియాన్, పుల్వామా, అవంతిపోరా, కుల్గామ్‌లలో కంపెనీలను మోహరించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కాశ్మీర్ లోయలో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సహస్త్ర సీమా బాల్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీసులతో సహా 298 కంపెనీల పారామిలటరీ బలగాలను రంగంలోకి దింపారు.

## బుల్డోజర్లను ఉపయోగించడం ఆందోళనకరం

**మల్లికార్జున్ ఖర్గే విమర్శలు**



**న్యూఢిల్లీ:** మైనారిటీలను బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. వారిలో భయాన్ని కలిగించడానికి బుల్డోజర్లను ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీల ఇళ్లపై బుల్డోజర్ చర్యను ఖర్గే ఖండించారు. శనివారం ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఒకరి ఇంటిని కూల్చివేయడం. వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలపై పదే పదే దాడులు జరుగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రూల్ ఆఫ్ లా ప్రకారం పరిపాలించే సమాజంలో ఇలాంటి చర్యలకు చోటు లేదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.
కాగా, సహజ న్యాయాన్ని అరాచకం భర్తీ చేయదని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. నేరస్తులను కోర్టుల ద్వారా శిక్షించాలని, రాష్ట్రాల బలవంతం ప్రకారం కాదని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని నిర్మొహమాటంగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. 'పౌరులలో భయాన్ని కలిగించడానికి బుల్డోజింగ్‌ను ఉపయోగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. అరాచకం సహజ న్యాయాన్ని భర్తీ చేయదు. నేరాలపై కోర్టులు తీర్పులిస్తాయి. ప్రభుత్వం ప్రాయోజిత బలవంతం ద్వారా కాదు' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. భోపాల్‌లో పోలీసు అధికారులను లక్ష్యంగా చేసుకుని రాళ్లదాడికి పాల్పడిన ఘటనలో ప్రధాన నిందితుడైన కాంగ్రెస్ నేత హాజీ షెహజాద్ అలీకి చెందిన బంగ్లాను అధికారులు ఇటీవల కూల్చేశారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున్ ఖర్గే ఈ మేరకు స్పందించారు.

## జమ్ముకశ్మీర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన మెహబూబా ముఫ్తీ




**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అధినేత్రి మెహబూబా ముఫ్తీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను శనివారం విడుదల చేశారు. ప్రజల ఆకాంక్షల పేరుతో పలు అంశాలను ప్రస్తావించారు. కూటమిగా ఏర్పడిన నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ ఎజెండాలను అనుసరిస్తే తాము పోటీకి దూరంగా ఉంటామని మెహబూబా ముఫ్తీ అన్నారు. అప్పుడు 90 స్థానాల్లో వారే పోటీ చేయాలని చెప్పారు. అయితే ఎన్సీ, కాంగ్రెస్ మధ్య పొత్తు ఏ ఎజెండా ఆధారంగా కాదని, కేవలం సీట్ల పంపకం ప్రాతిపదికన జరిగిందని ఆమె విమర్శించారు.
కాగా, పొత్తు, సీట్ల పంపకం చాలా దూరమైన విషయాలని మెహబూబా ముఫ్తీ అన్నారు. 'నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ మా ఎజెండాను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటే, అన్ని స్థానాల్లో పోటీ చేయాలని మేం చెబుతాం. వారిని మేం అనుసరిస్తాం. ఎందుకంటే కశ్మీర్ సమస్య పరిష్కారం కంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఇంతకు ముందు కూడా పొత్తు పెట్టుకున్నప్పుడు మాకు ఒక ఎజెండా ఉంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పుడు వాళ్లు అంగీకరించిన ఎజెండా కూడా ఉంది' అని ఆమె అన్నారు. అయితే కేవలం సీట్ల పంపకంపై మాత్రమే చర్చలు జరిగితే తమ పార్టీ ఏ కూటమిలోనూ చేరదని ముఫ్తీ స్పష్టం చేశారు.
మరోవైపు పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) లోని హిందూ తీర్థయాత్ర స్థలమైన శారదా పీఠ్‌కు వెళ్లే మార్గాన్ని తెరువాలని తమ పార్టీ కోరుకుంటోందని మెహబూబా ముఫ్తీ తెలిపారు. అలాగే ఆర్టికల్ 370 రద్దు తర్వాత 2019 నుంచి నిలిపివేసిన సరిహద్దు వాణిజ్యాన్ని పునరుద్ధరించడం కోసం పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరుపాలని ఆమె అన్నారు.

## చర్లపల్లి స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం

**- రైల్వే సహాయ మంత్రి రన్విత్ సింగ్**

**విశ్వంభర, చర్లపల్లి :** చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయాలు చేస్తున్నామన్నారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరోవైపు రైళ్లలో జనరల్ బోగీలను సైతం పెంచనున్నట్లు తెలిపారు. దశల వారీగా జనరల్ బోగీలు పెంచి.. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.




## అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వండి

**సానుకూలంగా స్పందించిన కమిషనర్ అమ్రపాలి**

**విశ్వంభర హైదరాబాద్:** జిహెచ్ఎంసి లో విధులు నిర్వహిస్తున్న పర్మనెంట్ ఉద్యోగుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పదోన్నతులు కల్పించాలని భాగ్యనగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ నేతల బృందం కమిషనర్ అమరపాలిని కోరింది.  ఈ మేరకు కమిషనర్ కు లిఖితపూర్వకమైన వినతి పత్రాన్ని కూడా అందజేశారు. క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్, కార్మోన్, రికార్డర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్,  హెడ్ జవాన్, హెడ్ మాలన్, మాలి  క్యాటగిరిలో విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది ఉద్యోగులకు దీర్ఘకాలంగా అదోన్నతులు లేవని వెంటనే పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరినట్లు యూనియన్ అధ్యక్షులు జి. రాజేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ టి.కృష్ణ తెలిపారు.  తమ వినతిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ  చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కమిషనర్ను కలిసిన వారిలో అడిషనల్ జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ఎల్బీనగర్ జోనల్ ప్రెసిడెంట్ యాదగిరి  తదితరులున్నారు.

## రిమ్స్ అధికారుల నిర్లక్ష్యంతో ఎలుకల స్వైరవిహారం




**విశ్వంభర, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మెరుగైన వైద్యం కోసం జ్వర పీడిత, శస్త్రచికిత్సలకు నిమిత్తం పేద ప్రజలు వస్తుంటారు. ఈ నేపథ్యంలో నిమ్స్ ఆడిటోరియంలో లక్షలాది రూపాయలు విలువ చేసే మందులపై అధికారుల పర్యవేక్షణ కొరవడి ఎలుకల పాలవుతున్నాయి. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ రూంలో స్థలం లేకపోవడంతో సెలైన్ బాటిల్స్, మందులు, మాత్రలు ఆడిటోరియంలో స్టోర్ చేస్తున్నారు. ఈ నిల్వలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. కాగా వారి నిర్లక్ష్యం కారణంగా మందులను ఎలుకలు కొరికేస్తున్నాయి. రోగులకు అందాల్సిన మందులు వృధా అవుతున్నయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధితులకు పెన్షన్ ఉద్యోగం ఇవ్వాలి

**సింగరేణి కాలరీస్ కంపెనీ లి.సంస్థ ఇల్లందు జనరల్ మేనేజర్‌కు**

**ఎన్‌హెచ్‌ఆర్సీ, డబ్ల్యూఈఓ సంస్థ చైర్మన్ మొయినుద్దీన్ వినతి**

**విశ్వంభర, ఉమ్మడి ఖమ్మం :** ఎన్‌హెచ్ఆర్సీ, డబ్ల్యూఈఓ సంస్థ జాతీయ చైర్మన్ ఎండీ మొహినుద్దీన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా గోవిందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాకాటి సతీష్ తదితరులు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ ఇల్లందు జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్‌ను కలిశారు. ఇల్లందు ఏరియా హాస్పిటల్లో పనిచేసి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎండీ తాజుద్దీన్ లేట్ తండ్రి సర్వర్(లేట్) ఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ హాస్పిటల్లో వార్డు బాయ్  ఐడీ నెంబర్: 502361. ఉద్యోగం చేశాడు.ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదంలో 1995 లో మరణించగ అతని కుటుంబ సభ్యులు తమకు ఉద్యోగం పెన్షన్ ఇవ్వాలని సింగరేణి సంస్థ యాజమాన్యంను కోరగా వారు పట్టించుకోని కారణంగా గౌరవ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వరంగల్ న్యాయ స్థానంలో 2002లో కేసు వేశారు. తాజ్జుద్దీన్‌కు ఇద్దరు భార్యలు మొదటి భార్యకు పెన్షన్, రెండోవ భార్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని న్యాయ మూర్తి జడ్జ్ మెంట్ ఇచ్చారు. కోర్టు జడ్జ్ మెంట్‌ను అమలు చేసి న్యాయం చేయలని సింగరేణి యాజమాన్యంను 18 సం"రాలుగా విన్నవించుకుంటున్నా.. పట్టించుకోలేదని ఈక్రమంలోనే తాజ్జుద్దీన్ రెండోవ భార్య కమురున్నీసాబెగం కుమారుడు సీరాజుద్దీన్ మరణించినాడు. మొదటి భార్య యాకుబ్ భీకి పెన్షన్ కూడా ఇవ్వలేదని వాపోయారు. సమస్యలను పరిష్కారం చేయని కారణం బాధితులు ఇరువురు ఆర్థికంగా ఎలాంటి ఉపాధి లేక ఇబ్బందులు పడుతు దినస్తితిలో ఉన్నవారికి న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.



# రాష్ట్రంలో 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు



### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నగరవనాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. ఏపీలోని 11 ప్రాంతాల్లో నగరవనాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేసినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నగరవనాల ఏర్పాటుకు గానూ తొలివిడతగా రూ.15.4 కోట్లు మంజూరు చేసినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. విశాఖపట్నం, కర్నూలు, కడప, చిత్తూరులో రెండు చోట్ల నగరవనాలు ఏర్పాటు చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండలోనూ నగరవనాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నెల్లిమర్ల, కదిరి, కాశీబుగ్గలో కూడా కేంద్ర నిధుల సాయంతో నగరవనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం అటవీశాఖ అధికారులతో భేటీ అయ్యారు. నగరవనాల ఏర్పాటుపైనా వారితో చర్చించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 50 నగరవనాలను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు.. పవన్ కళ్యాణ్‌కు వివరించారు. వచ్చే వందే రోజుల్లోనే 30 నగరవనాలను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి నగరవనాల అభివృద్ధికి వస్తున్న నిధులపై పవన్ కళ్యాణ్ అధికారులతో చర్చించారు. కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోవాలని.. పచ్చదనాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో ఆగస్ట్ 30వ తేదీ ఏపీవ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో యువతను భాగస్వామ్యం చేయాలని సూచించిన పవన్ కళ్యాణ్.. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊర్లో మొక్కలు నాటాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో అన్ని ప్రభుత్వశాఖలతో పాటుగా.. విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ.. జనసైనికులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు పిలుపునిచ్చింది. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజున వేడుకలు, సహాయ కార్యక్రమాలు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సహా పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది.



## ఏపీ సీఎం చంద్రబాబుతో మందకృష్ణ కీలక భేటీ

**విశ్వంభర, హైదరాబాద్ :** సీఎం చంద్రబాబుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని ఏపీ సీఎం నివాసంలో చంద్రబాబును మంద కృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్గీకరణ కోసం దశాబ్దాలుగా పోరాటం చేసినందుకు మందకృష్ణను చంద్రబాబు సత్కరించారు. ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో మందకృష్ణ పలువురు ముఖ్య నేతలను కలుస్తున్నారు.

రెండు రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు తదితరులు ఉన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ఆయన రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## పరిహారం ఇవ్వకపోతే ధర్నా చేస్తా : వైఎస్ జగన్



**విశ్వంభర, అనకాపల్లి :** అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఈ ఉదయం అనకాపల్లికి వెళ్లిన జగన్... ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడుతూ... అచ్యుతాపురం ఘటన బాధాకరమని చెప్పారు. ఫార్మా కంపెనీలో పట్టపగలు ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కార్మికశాఖ మంత్రి దగ్గర కూడా వివరాలు లేవని అన్నారు. ప్రమాదంలో ఎంత మంది చనిపోయారో తెలియదని చెప్పారు. బాధితులకు, మృతుల కుటుంబాలకు పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వకపోతే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని హెచ్చరించారు. బాధితులకు తాను అండగా ఉంటానని చెప్పారు. సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్ తనకు బాధను కలిగించిందని జగన్ అన్నారు. ఇష్యూని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. పరిశ్రమలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని చెప్పారు. వీరి దృష్టి మొత్తం రెడ్ బుక్ పైనే ఉందని అన్నారు. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.

## క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు మంత్రి నారా లోకేశ్ ఆర్థికసాయం



**విశ్వంభర, అనకాపల్లి :** రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సాయం చేశారు. ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట సాదియా అల్మాస్‌కు లోకేశ్ రూ.3 లక్షల సాయం అందించారు. టీడీపీ నేతలు ఈ చెక్‌ను సాదియాకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సాదియా గతంలో షార్జాలో జరిగిన ఏషియన్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. కాగా, సాదియా అక్క షేక్ ఆసియా కూడా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణే. ఆమె హాంకాంగ్ పోటీల్లో 4 స్వర్ణాలు సాధించింది. ఆసియా ప్రస్తుతం ఇబ్రహీంపట్నంలోని నిమ్రా వైద్య కళాశాలలో హౌస్ సర్జన్ చేస్తోంది. తండ్రి శిక్షణలో సాదియా, ఆసియా పవర్ లిఫ్టర్లుగా రాణిస్తున్నారు.

## మరో 6 పథకాల పేర్లు మార్పు

**విశ్వంభర, అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలోని పథకాల పేర్లను తొలగించి కొత్త పేర్లను పెడుతోంది. తాజాగా మరో ఆరు పథకాల పేర్లను మార్చింది. ఈ పథకాలన్నీ పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న పథకాలే. ఆరు పథకాల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### పేర్లు మారిన పథకాలు ఇవే..

1. పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమం 'మన బడి మన భవిష్యత్' గా మార్పు
2. అమ్మఒడి పథకం పేరు 'తల్లికి వందనం'గా మార్పు
3. గోరుముద్ద పథకం పేరు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు
4. జగనన్న ఆణిముత్యాలు పథకానికి 'అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం'గా నామకరణం
5. స్వేచ్ఛ పథకానికి 'బాలికా రక్ష'గా పేరు మార్పు
6. విద్యాకానుక పథకానికి 'సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్ర'గా పేరు మార్పు

## జగన్‌కు హోం మంత్రి అనిత స్ట్రాంగ్ కౌంటర్



**విశ్వంభర, అనకాపల్లి :** అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇవాళ పరామర్శించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర హోంమంత్రి అనిత తప్పుబట్టారు. జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఫార్మా ఘటన పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే తాను వెంటనే కోటి పరిహారం అందేలా చేశానని జగన్ చెప్పారు. ఇప్పుడు అచ్యుతాపురం బాధితులకు పరిహారం ఇవ్వకపోతే తాను వచ్చి ధర్నా చేస్తానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు హోంమంత్రి అనిత బదులిచ్చారు. బాధితులకు సాయం అందిందో, లేదో జగన్ నిర్ధారించుకున్న తర్వాత మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే, జగన్ వచ్చాడని... కానీ ఎయిర్ పోర్టుకు వచ్చి, కంపెనీ యజమానులను అక్కడికే పిలిపించుకుని పరిహారం అక్కడ పెట్టేసి వెళ్లిపోయారని అనిత ఆరోపించారు.

గత ఐదేళ్ల కాలంలో 120 మంది చనిపోయారని, వారు చనిపోయినప్పుడు జగన్ వచ్చి కూర్చోలేదే అని వ్యాఖ్యానించారు. ఘటన జరిగి 24 గంటలు గడవకముందే చంద్రబాబు క్షతగాత్రులను పరామర్శించారని వెల్లడించారు. ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, అధికారులతో సమీక్షించి, ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.

ఎక్కువగా దెబ్బలు తగిలిన వారికి రూ.50 లక్షలు, ఓ మోస్తరు గాయాలైనవారికి రూ.25 లక్షలు ప్రకటించారని వెల్లడించారు. ఈ డబ్బును 24 గంటల్లోపు ఇవ్వాలని ఆదేశించిన తర్వాతే చంద్రబాబు ఇక్కడ్నించి వెళ్లారని అనిత వివరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ కు అలవాటేనని, నాడు ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు జగన్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసని అనిత అన్నారు. ఏదో వచ్చాం, బురద చల్లాం అనే రీతిలో జగన్ పర్యటన ఉందని విమర్శించారు. అక్కడ జరిగిన ఘటనకు, ఇతను మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన కుదరడంలేదన్నారు.

అందుకే జగన్ మాటలను భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని... "హీ ఈజ్ జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే" అంటూ అనిత తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. కళ్లుండీ కొంతమంది చూడలేరు, చెవులుండీ కొందరు వినలేరు... ఈ రెండింటికీ సంబంధించిన బాపతే పులివెందుల ఎమ్మెల్యే అంటూ ఎద్దేవా చేశారు.

## అక్టోబర్ 4 నుంచి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**విశ్వంభర, తిరుమల :** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుంచి 12 వరకు కన్నుల పండువగా నిర్వహించనున్నారు. తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాలపై టీటీడీ ఈఓ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, అక్టోబర్ నాలుగో తేదీన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జే. శ్యామల రావు తెలిపారు. శనివారం తిరుమలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4న శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. ఆ రోజు రాత్రి పెద్దశేష వాహన సేవలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని వెల్లడించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాల్లో లడ్డూల కొరత లేకుండా 2 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచడం జరుగుతుంది. జిల్లా రెవెన్యూ, టీటీడీ విజిలెన్స్, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం. 8వ తేదీ రాత్రి జరిగే గరుడ సేవకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. గరుడ వాహనం సేవ సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది. వాహన సేవలు ఉదయం 8 గంటలకు, రాత్రి వాహన సేవలు సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతాయి.

భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలు, అలంకరణలు చేపట్టడం జరుగుతుంది. మాడ వీధుల్లో భక్తులు వాహన సేవలు వీక్షించడానికి ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాల రోజుల్లో దాతలకు గదుల కేటాయింపు రద్దు చేస్తున్నాం, గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే బస చేయాలి. పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. భక్తులకు సౌకర్యవంతంగా అదనపు టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నాం. అన్న ప్రసాదాల వితరణ అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామ"ని శ్యామలరావు చెప్పారు.

## ఏపీలో వాలంటీర్లకు గుడ్‌న్యూస్



**విశ్వంభర, అమరావతి :** ఏపీలో వాలంటీర్లకు శుభవార్త.. వాలంటీర్ వ్యవస్థ రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయాల శాఖ సంచాలకులు ఎం.శివప్రసాద్ స్పష్టం చేశారు. సాంకేతిక కారణాల వల్ల వారి గౌరవ వేతనాలు రెండు నెలల నుంచి బకాయిలు పడ్డాయని తెలిపారు. ఆ బకాయిల్ని విడుదల చేయమని ఆర్థిక శాఖకు నివేదికలు కూడా పంపామన్నారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశం ఆమోదించే అవకాశం ఉందని.. వాలంటీర్లలో అత్యధికులు విద్యాధికులు కావడంతో వారిని మరింత ఉన్నత స్థానాల్లో తీసుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. అంతేకాదు వాలంటీర్లకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా ఇవ్వనుందని.. గౌరవ వేతనం పెంపు తదితర అంశాలపై పరిశీలిస్తుందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపు, ఇతర అంశాలపై అనవసర అపోహలు వద్దన్నారు శివప్రసాద్. సచివాలయ వ్యవస్థ ఉంటుందని.. వాలంటీర్లను తొలగించబోమన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేశారని.. వారి ఉద్యోగ భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు శివప్రసాద్. విధి నిర్వహణలో భాగంగా సచివాలయ సిబ్బందికి పాఠశాల మానిటరింగ్ బాధ్యతలు అప్పగించామన్నారు శివప్రసాద్. ఈ విషయంలో ఎటువంటి అపోహలు అవసరం లేనది.. స్కూళ్ల పరిసరాలు మానిటరింగ్ చేసే విధుల్లో భాగంగా మరుగు దొడ్ల ఫొటోలు తీసి, యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుం దన్నారు. ఈ ప్రక్రియను తప్పుపట్టడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్యకరమైన వాతావరణం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహించే సంక్షేమ విద్యా సహాయ కులు, వార్డు విద్యాకార్యదర్శి పాఠశాలల్లో పరిశుభ్రత, డైనింగ్ హాల్ తదితరాలను పర్యవేక్షించే విధులు అప్పగించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులు వారంలో రెండురోజులు మరుగుదొడ్ల ఫొటోలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ అంశంపై అనవసర రాద్ధాంతం చేయడం సరికాదని.. ప్రభుత్వం కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉద్యోగలందరిపై ఉందన్నారు. తాజాగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో కూడా సచివాలయ శాఖ కూడా చేర్చిందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్ల కాలపరిమితి పూర్తికాకపోవడంతో ఆప్షనల్ బదిలీలు పెట్టుకోవచ్చన్నారు.




## కుస్తీ పోటీల్లో సంకీర్తన్ యాదవ్‌కు గోల్డ్ మెడల్

### అట్టహాసంగా ముగిసిన కుస్తీ పోటీలు

**విశ్వంభర, ఎల్బీనగర్:** లాలాకేసరి స్టేట్ లెవెల్ కుస్తీ పోటీలలో 70 కేజీల కేటగిరలలో తోట సంకీర్తన్ యాదవ్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. జై భవాని వ్యాయామశాల లాలా పహిల్వాన్, బాలాజీ సింగ్ పహిల్వాన్ మెమోరియల్ వెర్స్లింగ్ టోర్నమెంట్ 2024 సంబంధించి దూల్పేట్ జాలిపేట్ హనుమాన్ విగ్రహాల దగ్గర జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా జై భవాని వ్యాయామశాల అర్జున్ పహిల్వాన్, జైహింద్ పైల్వాన్ పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన సంకీర్తన యాదవ్ కు తోట మహేష్ యాదవ్, కోచ్ మోతిబాయ్ తో కలిసి బోకే అందజేసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## శ్రీశైలం మల్లన్నకు 20 రోజుల్లో రూ. 3.22 కోట్ల ఆదాయం



**విశ్వంభర, శ్రీశైలం :** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న హుండీకి భారీగా ఆదాయం సమకూరింది. భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సమర్పించిన కానుకలను.. ఆలయంలోని చంద్రావతి కల్యాణమండపంలో లెక్కించారు. హుండీలను పటిష్టమైన భద్రతాఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా నడుమ లెక్కింపు జరిగింది. గత 20 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.3,22,53,862 నగదు వచ్చింది. 150.1 గ్రాముల బంగారం, 5.250 కిలోల వెండి కూడా కానుకలుగా సమర్పించారు. యూఎస్ డాలర్స్ 746, 125 కెనడా డాలర్లు, 70 యూకే పౌండ్స్, 50 ఆస్ట్రేలియా డాలర్లు 50, యూఏఈ దిర్హామ్స్, 26 సింగపూర్ డాలర్లు, 20 యూరోలు విదేశీ కరెన్సీ కానుకల రూపంలో భక్తులు సమర్పించారు. మరోవైపు శ్రీశైలం మల్లన్న శాశ్వత అన్నప్రసాద పథకానికి భక్తులు విరాళాన్ని అందజేశారు. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన పి.శేషగిరిరావు రూ.1,01,116 విరాళాన్ని.. అలాగే అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన బి.పునీత్‌కుమార్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ విరాళాలను దాతలు ఆలయ పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేశారు. ఆలయ అధికారులు దాతల్ని శేషవస్త్రాలు అందజేసి సత్కరించారు. స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందించారు.

ఇదిలా ఉంటే.. రెండు రోజుల క్రితం శ్రీశైలంలో చిరుత సంచారం కలకలంరేపింది. నీలం సంజీవరెడ్డి భవనం దగ్గర చిరుత పులి సంచరించింది. భవనం చివరి గేటు దగ్గర చిరుత సంచారాన్ని కొందరు మొబైల్‌లో రికార్డు చేశారు. చిరుత సంచరిస్తుండటంతో భక్తులు, స్థానికులు భయపడుతున్నారు.



# ఆ ఇంటర్వ్యూ భయపెట్టింది

## కేఎల్ రాహుల్



**విశ్వంభర, క్రీడావిభాగం:** 'కాఫీ విత్ కరణ్'షో ఇంటర్వ్యూ తనను తీవ్రంగా భయపెట్టిందని టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అన్నాడు. తన జీవితంలోనే ఈ ఇంటర్వ్యూ ఓ మాయని మచ్చలా మిగిలిపోయిందని చెప్పుకొచ్చాడు. నాలుగేళ్ల క్రితం ప్రముఖ బాలీవుడ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ హోస్ట్‌గా వ్యవహరించే 'కాఫీ విత్ కరణ్'షోలో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో కలిసి కేఎల్ రాహుల్ పాల్గొన్నాడు. ఈ షోలో కరణ్ జోహార్ అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానంగా రాహుల్, హార్దిక్ పాండ్యా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అవి మహిళలను కించపర్చేలా ఉండటంతో తీవ్ర దుమారం రేగింది. సర్వత్రా విమర్శలు రావడంతో ఈ ఇద్దరిని జట్టు నుంచి సస్పెండ్ చేస్తూ బీసీసీఐ కఠిన చర్యలు తీసుకుంది. క్షమాపణలు చెప్పడంతో నిషేధం ఎత్తేసింది.

**నా జీవితమే మారిపోయింది..**

ఈ వివాదంపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న రాహుల్ తాజా స్పందించాడు. ఆ ఇంటర్వ్యూతో తన జీవితమే మారిపోయిందని, ఆ వివాదం తనను ఎంతో భయపెట్టిందని చెప్పుకొచ్చాడు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న కేఎల్ రాహుల్ ఈ వివాదం గురించి మాట్లాడాడు. 'సాధారణంగా ట్రోలింగ్‌ను నేను పెద్దగా పట్టించుకోను. కానీ, కొన్నేళ్ల క్రితం నాపై విపరీతమైన ట్రోలింగ్ జరగడంతో పాటు విమర్శలు వచ్చాయి. నేను కూర్చున్నా.. నిల్చున్నా ట్రోల్ చేశారు. కాఫీ విత్ కరణ్ షో వ్యక్తిగతం నా జీవితాన్ని మార్చేసింది. నన్ను ఎంతగానో భయపెట్టింది. సాధారణంగా నేను మృదుస్వభావం కలిగిన వ్యక్తిని. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన తర్వాత నా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది.

**తీవ్రంగా భయపెట్టింది..**

100 మంది మధ్యలో ఉన్నా మాట్లాడగలిగేవాణ్ని. కానీ, ఇప్పుడు అలా చేయలేకపోతున్నా. ఆ ఇంటర్వ్యూ కారణంగా నెలకొన్న వివాదంతో పబ్లిక్‌గా మాట్లాడాలంటేనే భయమేస్తోంది. స్కూల్లో నన్నెప్పుడూ సస్పెండ్ చేయలేదు. కఠినంగా శిక్షించలేదు. కానీ ఆ వ్యాఖ్యల తర్వాత జట్టులో సస్పెన్షన్‌కు గురయ్యా. తొలిసారి అలాంటి అనుభవం ఎదురవడంతో ఎలా ఎదుర్కోవాలో తెలియలేదు. ఇప్పటికీ నా జీవితంలో అది మాయని మచ్చలా మిగిలిపోయింది.'అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు. 2019లో జరిగిన ఈ ఇంటర్వ్యూలో.. రాహుల్ తన జేబులో కండోమ్ ప్యాకెట్లు ఉంచుకునేవాడినని అసభ్యకరంగా మాట్లాడాడు. తన తండ్రికి ఓసారి దొరికిపోగా.. ఫర్వాలేదు సేఫ్టీ వాడుతున్నావని కితాబిచ్చినట్లు షోలో వెల్లడించాడు. యువతకి స్ఫూర్తిగా నిలవాల్సిన క్రికెటర్లు ఇలా నోరుజారడంపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు రాగా .. రాహుల్, హార్దిక్‌పై బీసీసీఐ కొన్ని రోజులు నిషేధం విధించింది. తీవ్ర విమర్శల నేపథ్యంలో ఈ ఎపిసోడ్‌ను కూడా తొలగించారు.



## పంత్ రికార్డ్ బద్దలు కొట్టిన రిజ్వాన్

**విశ్వంభర, క్రీడావిభాగం :** పాకిస్తాన్ ఓపెనర్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ బంగ్లాదేశ్ తో జరుగుతున్న తొలి టెస్టులో 171 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఈ క్రమంలో తను టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డును బద్దలు కొట్టాడు. అంతేకాదు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ గా రికార్డ్ నెలకొల్పాడు. అయితే ఈ రికార్డ్ గతంలో టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ పేరు మీద ఉండేది. 2022లో ఇంగ్లాండ్ తో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో పంత్ 146 పరుగులు చేశాడు. ఇప్పుడు రిజ్వాన్ దానిని అధిగమించాడు. అంతేకాదు దీంతో పాటు పంత్ రికార్డ్ మరొక దానిని తను ఓవర్ టేక్ చేశాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సిరీస్ లో ఓవరాల్ గా అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ గా రికార్డు సృష్టించాడు. పంత్ డబ్ల్యూటీసీల్లో 1575 పరుగులు చేస్తే, రిజ్వాన్ 1658 పరుగులు చేయడం విశేషం. అయితే రిజ్వాన్ గొప్ప బ్యాటరేకాదు, మంచి వికెట్ కీపర్ అని కూడా చెప్పాలి. ఇదే టెస్ట్ మ్యాచ్ లో వికెట్ కీపర్ గా అద్భుతమైన క్యాచ్ అందుకుని, అందరితో శభాష్ అనిపించుకున్నాడు.

# రోహిత్ శర్మపై ఫ్రాంచైజర్ల ఆసక్తి




**విశ్వంభర, క్రీడావిభాగం:** ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారీ పలకనున్నాడా? అతని కోసం రూ. 50 కోట్లు అయినా చెల్లించేందుకు ఫ్రాంచైలు సిద్ధంగా ఉన్నాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టీమిండియాకు ప్రపంచకప్ అందించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సారథిగా ఐదు టైటిళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ కోసం ఫ్రాంచైజీలు ఆసక్తికనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2024 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్.. రోహిత్ శర్మను సారథ్య బాధ్యతల నుంచి తప్పించింది. జట్టు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాను తమ నూతన సారథిగా ఎంపిక చేసింది. అయితే ఈ నిర్ణయంపై రోహిత్ శర్మ అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు కూడా రోహిత్ సిద్ధమయ్యాడనే వార్తలు వచ్చాయి. ఐపీఎల్ సందర్భంగా రోహిత్ మాట్లాడిన ఓ ప్రైవేట్ సంభాషణకు సంబంధించిన వీడియో ఈ వార్తలకు బలం చేకూర్చింది. ఒకవేళ రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌ను వదిలి వేలంలోకి వస్తే మాత్రం అతను ఆల్‌టైమ్ రికార్డ్ ధర పలుకుతాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఆసక్తిగా ఉన్నాయని, రూ. 50 కోట్లు చెల్లించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాయని ఓ స్పోర్ట్స్ ఛానెల్ ప్రతినిధి అన్నాడు. ఇప్పటికే ఈ రెండు జట్లు రోహిత్ శర్మ కోసం రూ. 50 కోట్లు సిద్ధం చేసుకున్నాయని చెప్పాడు. దాంతో ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా చర్చనీయాంశమయ్యాయి. లక్నో, ఢిల్లీ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. రోహిత్‌తో ఆ కోరిక నెరవేర్చుకోవాలని ఈ రెండు జట్లు భావిస్తున్నాయి. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర పలికిన రికార్డ్ ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ పేరిట ఉంది. ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలంలో అతన్ని రూ. 24.75 కోట్ల భారీ ధరకు కేకేఆర్ సొంతం చేసుకుంది. ఇదే వేలంలో ప్యాట్ కమిన్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 20.5 కోట్లకు తీసుకుంది. ప్రస్తుతం ఐపీఎల్ టీమ్స్ పర్స్ వాల్యూ రూ. 100 కోట్లుగా ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో బీసీసీఐ పర్స్ వాల్యూ 20-25 కోట్లు పెంచే అవకాశం ఉంది. రూ. 120-125 కోట్లకు పెరిగే ఛాన్స్ ఉంది. ఒకవేళ రూ. 125 కోట్లకు పెరిగినా.. ఒక్క ప్లేయర్‌కు రూ. 50 కోట్లు ఖర్చు చేయడం చాలా కష్టం. రోహిత్ శర్మ ఒక్కడికే 50 కోట్లు ఖర్చు చేస్తే.. మిగతా రూ. 75 కోట్లతో మిగతా 24 మంది ఆటగాళ్లను తీసుకోవడం కష్టం.





## గంగూలీ బయోపిక్‌లో బెంగాలీ నటుడు

**విశ్వంభర, క్రీడావిభాగం:** భారత లెజెండరీ క్రికెటర్ సౌరబ్ గంగూలీ జీవిత కథ త్వరలో వెండితెరపై ఆవిష్కృతం కానుంది. హిందీలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి ఓ కొత్త అప్డేట్ వచ్చింది. తొలుత ఆయుష్మాన్ ఖురానా లీడ్ రోల్ చేస్తారని వార్తలు వినిపించాయి. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నుండి ఆయుష్మాన్ తప్పుకున్నాడు. ఈ పాత్ర కోసం మరో నటుడిని వెతికి పనిలో నిర్మాణ సంస్థ ఉంది. సౌరబ్ గంగూలీకి స్నేహితుడు ప్రొసెంజిత్ ఛటర్జీ బయోపిక్‌లో నటిస్తాడని తెలుస్తోంది. బెంగాలీ నటుడైన ప్రొసెంజిత్ ఈ పాత్రకు చక్కగా సరిపోతాడని భావిస్తున్నారు. భారత క్రికెట్‌కు దూకుడు నేర్పిన దాదా జీవిత కథను డైరెక్టర్ లువ్ రంజన్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. 'బెంగాల్‌కు చెందిన మాజీ క్రికెటర్ గంగూలీ పాత్ర పోషించేందుకు మొదట ఆయుష్మాన్ ఖురానా ఆసక్తి చూపించాడు. అయితే ఇప్పుడు అతడు చిత్రం నుంచి వైదొలిగాడు. దాంతో, దాదా జీవిత కథలో బెంగాలీ నటుడిని తీసుకోవాలని నిర్మాత లువ్ రంజన్ భావిస్తున్నాడు. ప్రొసెంజిత్ ఎంపిక దాదాపు పూర్తయిందని సమాచారం అని ఓ మీడియా కథనం వెల్లడించింది. టీమిండియా గొప్ప కెప్టెన్లలో ఒకడిగా పేరొందిన గంగూలీ జట్టుకు దూకుడు నేర్పాడు. సచిన్ టెండూల్కర్ జతగా ఇన్నింగ్స్ ఆరంభించి ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇంగ్లండ్ గడ్డపై నాట్‌వెస్ట్ ట్రోఫీ విజయం గంగూలీ కెరీర్‌లో మరుపురానిది. భారత్‌కు ఎక్కువ విజయాలు అందించిన రెండో సారథి దాదానే. గంగూలీ నేతృత్వంలో ఇండియా 146 వన్డేల్లో 76 విజయాలు నమోదు చేసింది. 49 టెస్టుల్లో 21 మ్యాచుల్లో భారత్‌ను గెలుపు తోవ తొక్కించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన గంగూలీ ఐపీఎల్‌లోనూ మెరిశాడు. ఆ తర్వాత బీసీసీఐ 35వ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు. ప్రస్తుతం గంగూలీ ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా కొనసాగుతున్నాడు.



# క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి భారీ షాకిచ్చిన గబ్బర్

**విశ్వంభర, క్రీడావిభాగం:**

టీమిండియా స్టార్ ఓపెనర్ శిఖర్ ధావన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా గబ్బర్ శనివారం ఓ వీడియోను పంచుకున్నాడు. 12 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు అండగా నిలిచిన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ), ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(డీడీసీఏ)లకు శిఖర్ ధావన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. దేశవాళీ క్రికెట్‌కు కూడా దూరంగా ఉంటానని చెప్పిన గబ్బర్.. ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. టీమిండియాకు ఆడటం తన కలని, అది నేరవేరిందని, సంతృప్తికరంగా తన కెరీర్‌ను ముగిస్తున్నానని శిఖర్ ధావన్ వీడియోలో పేర్కొన్నాడు. 2010-2022 వరకు భారత్ తరపున శిఖర్ ధావన్ 167 వన్డేలు, 34 టెస్ట్‌లు, 68 టీ20లు ఆడాడు. వన్డేల్లో 6793, టెస్ట్‌ల్లో 2315 పరుగులు చేశాడు. టీ20ల్లో 1759 రన్స్ చేసిన గబ్బర్.. వన్డేల్లో 17, టెస్ట్‌ల్లో 7 సెంచరీలు నమోదు చేశాడు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు 2015 వన్డే ప్రపంచకప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ 2018లో శిఖర్ ధావన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో శిఖర్ ధావన్‌కు మెరుగైన రికార్డు ఉంది. 2019 వన్డే ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో విరిగిన బొటన వేలితో శతకం సాధించాడు. రోహిత్ శర్మతో కలిసి వన్డేల్లో అత్యధిక పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన రికార్డును కూడా అందుకున్నాడు. ఈ ఇద్దరూ 115 ఇన్నింగ్స్‌ల్లో 5148 పరుగులు చేశారు. ధావన్ రిటైర్మెంట్ నేపథ్యంలో ఫ్యాన్స్ భావోద్వేగానికి గురవుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో గంభీర్ ఆడుతాడా? లేక క్రికెట్‌కు పూర్తిగా దూరంగా ఉంటాడా? అనేదానిపై స్పష్టత లేదు. మరోవైపు పంజాబ్ కింగ్స్ మాత్రం.. థ్యాంక్యూ శిఖర్ ధావన్ అని అతని ఎడిటెడ్ ఫోటోను షేర్ చేసింది. ఈ పోస్ట్‌ను చూస్తుంటే ఐపీఎల్‌కు కూడా గబ్బర్ వీడ్కోలు పలికినట్లు అర్థమవుతోంది. గబ్బర్‌ను కొనసాగించేందుకు పంజాబ్ కింగ్స్ కూడా సముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఒకవేళ గబ్బర్ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడాలని భావిస్తే విదేశీ టీ20 లీగ్స్‌తో పాటు లెజెండ్స్ క్రికెట్ టోర్నీల్లో కనిపించే అవకాశం ఉంది.

## అద్భుత ఫీచర్లతో వస్తున్న టాటా నానో ఈవీ కారు

**విశ్వంభర, బిజినెస్:** కేవలం లక్ష రూపాయలకే కారు అంటూ 2008వ సంవత్సరంలో వచ్చిన నానో కారు సంచలనం సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత చవకైన కారు ఇదే. అప్పట్లో చాలా మంది ఈ కారు తెగ కొన్నారు. కానీ కొన్నాళ్ళ తర్వాత ఇది కనుమరుగైపోయింది. టాటా గ్రూప్ కూడా దీని తయారీ ఆపేసింది. ఇప్పుడు మళ్ళీ ఈ నానో కారు గురించి వార్తలు సర్క్యులేట్ అవుతున్నాయి. టాటా గ్రూప్ నానోను ఎలక్ట్రిక్ వెహికల్ గా తీసుకురానుందని సమాచారం. 2024 చివర్లో దీన్ని లాంఛ్ చేస్తారంటూ..ఈ ఈవీ కారుకు సంబంధించి ధర, మైలేజ్, ఫీచర్లు చక్కర్లు కొడుతున్నాయి.

**నానో ఈవీ కారు ఫీచర్లు..**

నానో ఈవీ కారు హ్యాచ్ బ్యాక్ మోడల్లోనే రానుంది. 17 kWh బ్యాటరీతో.. ఫుల్ ఛార్జింగ్ చేస్తే 200 నుంచి 220 కిలోమీటర్ల మైలేజ్ నడిచే కెపాసిటీతో వస్తుందని చెబుతున్నారు. R12 profile టైర్లు, 2 ఎయిర్ బ్యాగ్స్ కూడా కలిగి ఉంటుంది. అలాగే ఈ కారులో 3.3 kW, AC ఛార్జర్, మ్యూజిక్ సిస్టమ్, పార్కింగ్ సెన్సార్, రేర్ కెమెరాలు, ఫ్రంట్ పవర్ విండోస్ లాంటి ఫీచర్స్ ఉంటాయని అంటున్నారు. ఇక ఈ కారు బేసిక్ ధర రూ. 5 లక్షలు ఉంటుందని ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఇదే కారు హైఎండ్ ఫీచర్స్ ధర 8 లక్షల రూపాయల వరకు




ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్ల హవా నడుస్తోంది. చాలా మంది ఈవీలను కొనడానికి ఇష్టం చూపిస్తున్నారు. అందుకే టాటా గ్రూప్ నానో ఈవీ కారును తీసుకురావాలని ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. 2025 నాటికి.. మార్కెట్ లో 10 రకాల ఫీచర్లతో ఈ టాటా నానో ఈవీ కార్లను విడుదల చేయడమే లక్ష్యంతో కంపెనీ ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

# వందేభారత్ తొలి స్లీపర్ పట్టాలెక్కనుందా..?

**విశ్వంభర, బిజినెస్:** వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కేందుకు సిద్ధమవుతున్నాయి.. వచ్చే నెలలో ఈ రైళ్లను ప్రారంభించాలని రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ప్రధాన నగరాల మధ్య విడతలవారీ ఈ రైళ్లను పట్టాలెక్కించుకున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తొలి వందేభారత్ స్లీపర్ రైలు సికంద్రాబాద్ నుంచి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. తొలి వందేభారత్ స్లీపర్ రైలును సికింద్రాబాద్ నుంచి ముంబైకు నడిపే అవకాశముందని తెలుస్తుంది. సికింద్రాబాద్ నుంచి ముంబైకు వందేభారత్ రైలు సర్వీస్ లేదు.. అందుకే ఈ స్లీపర్ రైలును సికింద్రాబాద్ నుంచి ముంబైకు నడిపే ఆలోచనలో ఉన్నారు. సికింద్రాబాద్-ముంబై మధ్య వందే భారత్ రైలు లేకపోవడంతో.. తొలి స్లీపర్ రైలును ఈ రూట్‌లో నడపాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎంకు సూచించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనలను దక్షిణ మధ్య రైల్వేకు, రైల్వే బోర్డుకు పంపాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాదు సికింద్రాబాద్ - పుణెల మధ్య నడుస్తున్న శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో వందేభారత్ రైలును అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. అయితే ఈ స్లీపర్ రైలు ఏ మార్గంలో నడపాలనే అంశంపై రైల్వేశాఖ నుంచి అధికారికంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన





రాలేదు. మరోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరో రెండు రైళ్లకు సంబంధించి మార్పులు, చేర్పులపై రైల్వే అధికారులతో చర్చించి ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధమయ్యారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ తిరుపతి - నిజామాబాద్‌ల మధ్య సికింద్రాబాద్ మీదుగా రాకపోకలు సాగిస్తోంది. అయితే నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం ఖాళీ లేక బోధన్ వరకు ఈ రైలును తీసుకెళుతున్నారు. ఈ రైలును బయల్దేరే ముందు బోధన్ నుంచి నిజామాబాద్‌కు తీసుకువస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ - రాజ్‌కోట్‌ల మధ్య రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. అయితే హైదరాబాద్‌లో గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి చెందిన ఎక్కువమంది ఉన్నారు. దీంతో ఈ రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌ను కచ్ వరకు నడపాలని డిమాండ్ వినిపిస్తోంది. కేందమంత్రి కిషన్ రెడ్డి ఈ రెండు అంశాలపై సమీక్ష చేశారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ వరకు.. అలాగే రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌ను కచ్ వరకు పొడిగించే అంశంపై చర్చించారు. ఈ రెండు ప్రతిపాదనలను రైల్వేబోర్డుకు పంపిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. అలాగే కాచిగూడ-బెంగళూరు మధ్య నడుస్తున్న వందేభారత్‌కు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం 8 కోచ్‌లతో నడుస్తున్న ఈ రైలులో 16 కోచ్‌లకు పెంచాలనే ప్రతిపాదనలు కూడా తెరపైకి వచ్చాయి. ఇటు చర్లపల్లి టెర్మినల్ పనుల్ని వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడంపై ఫోకస్ పెట్టారు. ప్రధాని మోదీ ఈ టెర్మినల్‌ను ప్రారంభిస్తారని చెబుతున్నారు.

# కల్కి-2 లో ప్రభాస్‌ను మరింత బెస్ట్‌గా చూపిస్తాం

## అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్





బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు. 'నార్త్-సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. కల్కి రెండోభాగం కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. అందులో ప్రభాస్‌ను బెస్ట్‌గా చూపిస్తాను అని రాసుకొచ్చారు. ప్రపంచంలో చాలామంది మనల్ని ద్వేషిస్తారు. కానీ, మనం వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్లాలి అని నాగ్‌అశ్విన్ చెప్పారు. ప్రభాస్ కూడా ఇదే మాట అంటుంటారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం గా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ అంశంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు అందరికీ ఉన్నప్పటికీ, అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

# నిర్మాత అశ్వినీదత్‌కు చిరు కానుక

## అరుదైన శంఖం అందించిన మెగాస్టార్

ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి విలువైన కానుక అందజేశారు. 'ఇంద్ర' రీ రిలీజ్ ను పురస్కరించుకుని ఆ చిత్రబృందాన్ని శుక్రవారం చిరు కలిశారు. నిర్మాత అశ్వనీదత్, దర్శకుడు బి.గోపాల్, సంగీత దర్శకుడు మణిశర్మ, సినీ రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, చిన్నికృష్ణలను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఆ సినిమా విశేషాలను నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా అశ్వనీదత్‌కు ఒక అందమైన శంఖాన్ని బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అశ్వనీదత్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ విజయశంఖాన్ని కానుకగా మీరు ఇచ్చారు. కానీ, ఇంద్రుడై, దేవేంద్రుడై దానిని పూరించింది మాత్రం ముమ్మాటికీ మీరే. ఈ కానుక అమూల్యం. ఈ జ్ఞాపకం అపురూపం. అదెప్పటికీ నా గుండెల్లో పదిలం అని పేర్కొన్నారు. 'ఇంద్ర' టీమ్‌ను కలవడంపై చిరు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఇంద్ర' క్రియేట్ చేసిన సునామీ గుర్తుచేస్తూ 22 సంవత్సరాల తర్వాత మరోసారి థియేటర్లలో రిలీజైన సందర్భంగా చిరు సత్కారం. సినిమా మేకింగ్ విశేషాలను నెమరు వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంద్ర' సినిమా నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది. కాలం మారిపోతుంది. తరాలు మారిపోతాయి. ఒక్కరు మాత్రమే కాలానికి ఎదురీది.. తరాలను దాటి.. శాశ్వతంగా నిలిచి పోరాటం చేస్తారు. అలాంటి వ్యక్తే మెగాస్టార్ చిరంజీవి. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నిర్మించడం నా అదృష్టం. థాంక్యూ చిరు. త్వరలో మీతో ఐదో చిత్రం కూడా నిర్మిస్తా అని మాటిస్తున్నా అని ఇటీవల 'ఇంద్ర' రీ రిలీజ్‌ను ఉద్దేశించి అశ్వనీదత్ పేర్కొన్నారు. చిరంజీవి - అశ్వనీదత్ కాంబినేషన్‌లో ఇప్పటివరకూ నాలుగు చిత్రాలు తెరకెక్కాయి. ఈ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది. ఎవర్‌గ్రీన్ క్లాసిక్ మూవీగా గుర్తింపు సొంతం చేసుకుంది. చిరు హీరోగా నటించిన 'చూడాలని వుంది', 'ఇంద్ర', 'జై చిరంజీవ'లను అశ్వనీదత్ నిర్మించారు.



# ఆగ్రా సన్నివేశాలు వైరల్

## సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ

రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.



# చిత్రపరిశ్రమలో క్యాస్ట్ కౌచింగ్

## జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు

### నివేదికతో ఖంగుతిన్న నేచురల్ స్టార్ నాని

మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! అందులో వెల్లడైన విషయాలతో యావత్తు చిత్ర పరిశ్రమ అవాక్కైంది. తాజా దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. 'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా హృదయం ముక్కలైంది. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. సినీ రంగంలో రాణించాలని, తమ కలలు నెరవేర్చుకోవాలని ఆసక్తితో చాలామంది మహిళలు ఇప్పటి రోజుల్లో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. గతంతో పోలిస్తే ఇండస్ట్రీపై ఆసక్తి చూపించే మహిళల సంఖ్య ఇప్పుడు మరింత పెరిగింది. వారు రాణించడానికి ఇక్కడ అనువైన పరిస్థితులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన నివేదికలో షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ నివేదిక భారతీయ చిత్ర పరిశ్రమలు అన్నింటిలోనూ చర్చకు దారితీసింది. దీంతో పలు చిత్రపరిశ్రమలకు చెందిన నటీనటులు తమ అభిప్రాయాలను ధైర్యంగా తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు. ఇదే విషయంపై మలయాళ నటుడు టొవినో థామస్కూడా మాట్లాడారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఒకవేళ ఇదే విధమైన కమిటీని ప్రపంచవ్యాప్తంగా ఏ పరిశ్రమలో ఏర్పాటుచేసినా.. ఈ సమస్య ప్రతిచోటా ఉందనే విషయం అందరకూ తెలుస్తుంది. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది.ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టోవినో అన్నారు.





# సరిపోదా శనివారం 29న విడుదల

## సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటన

నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' .. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది.అయితే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ ఐ/ం సర్టిఫికెట్ ఇచ్చింది. అలాగే 2 గంటల 35 నిమిషాలు రన్ టైం అని నాని చెప్పగా.. వెనక నుంచి ఎస్‌జే సూర్య వచ్చి ప్లస్ 15 మినిట్స్ అంటాడు. మొత్తం 2 గంటల 50 నిమిషాలు అంటే సుందరానికి కూడా ఇదే రన్ టైం కదా అంటూ ఎస్‌జే సూర్య అనగా.. అంటే కాదు.. 'సరిపోదా శనివారం' అంటూ నాని అనడం ఇది ఒక యాక్షన్ మూవీ అండ్ లవ్ స్టోరీ అంటూ వీడియోను వదిలారు.

# ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ్

మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. సాఫీగా సాగిన సర్జరీ అనంతరం విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యాను. తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గొన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com